మా కలం.. మీ గళం..

# మన గళం

దిన పత్రిక

RNI : APTEL/ 2017/74310

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎడిటర్ : నంద కిషోర్ సంపుటి : 08 సంచిక : 17 శనివారం 14 - 06 - 2025 పేజీలు: 8 వెల: 4

## విద్యార్థులకు మోసం చేసిన కూటమి ప్రభుత్వం




3లో..

# వైసీపీ తప్పుడు ప్రచారం మానాలి

- వైసీపీ నేతలకు తీవ్ర పరిణామాలు తప్పవు' అని స్ట్రాంగ్ వార్నింగ్
- అసత్య ఆరోపణలని గతంలో మాదిరి భరించేది లేదు
- నిరాధార ఆరోపణలు చేసేవారు మూల్యం చెల్లించుకోక తప్పదు
- ఆంధ్రా మోడల్ ఎడ్యుకేషన్ దేశంలో అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలువుతాం
- ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్





మన గళం, అమరావతి : 'తల్లికి వందనంలో రూ. 13 వేలు ఇచ్చి రూ. 2 వేలు నా ఖాతాలో పడ్డాయన్న వైసీపీ నేతలకు తీవ్ర పరిణామాలు తప్పవు' అని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్. 'వైసీపీ ప్రచారం చేస్తున్నట్టుగా రూ. 2 వేలు నా ఖాతాలో పడినట్లు రుజువు చేయాలి, లేకుంటే క్షమాపణ చెప్పి ప్రకటన ఉపసంహరించుకోవాలి. అలా చేయకుంటే వారిపై చట్ట ప్రకారం ముందుకెళ్తా. అసత్య ఆరోపణలని గతంలో మాదిరి భరించేది లేదు. నిరాధార ఆరోపణలు చేసేవారు మూల్యం చెల్లించుకోక తప్పదు'. అని లోకేష్ వైసీపీ దుష్ప్రచార మూకల్ని హెచ్చరించారు. అటు, ఉపాధ్యాయుల బదిలీలు సోమవారం కల్లా పూర్తి చేస్తామని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు. 'అందరి ఆమోదంతో అద్భుతమైన సంస్కరణలు తీసుకు వచ్చాం. 'ఆంధ్రా మోడల్ ఎడ్యుకేషన్' దేశంలో అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలువుతాం. ప్రజలందరూ పిల్లలని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని విజ్ఞప్తి. తల్లికి వందనం అర్హులు ఎంత మంది ఉంటే అంత మందికీ లబ్ధి చేకూర్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. గత ప్రభుత్వం 42 లక్షల మందికి మాత్రమే అమ్మ ఒడి ఇచ్చింది. కూటమి ప్రభుత్వం 67.27 లక్షల మంది విద్యార్థులకు పథకాన్ని వర్తింప చేస్తున్నాం. అర్హులు ఇంకా ఉన్నా ఇస్తాం'. అని లోకేష్ తెలిపారు. గత ప్రభుత్వం కంటే రూ.3,405 కోట్లు అదనంగా తల్లికి వందనం నిధులు ఖర్చుచేస్తున్నామని చెప్పిన లోకేష్.. 'ఇప్పటి వరకూ 18.55 లక్షల మంది లబ్ధిదారుల ఖాతాల్లో నిధులు జమ అయ్యాయి. 9,600 పాఠశాలల్లో ఒక తరగతికి ఒక ఉపాధ్యాయుడు విధానం పెంచాం. గత ప్రభుత్వంలో కేవలం 1,200 పాఠశాలల్లో మాత్రమే ఈ విధానం అమలైది. సాంకేతిక సమస్యలతో నిధులు జమ కాకపోతే వాట్సాప్ కంప్లెయింట్ ద్వారా దానిని పరిష్కరిస్తాం. 2 శాతం మంది తల్లుల అకౌంట్స్ ఇనాక్టివ్‌లో ఉన్నాయి. వారిని మెసేజ్ ద్వారా అప్రమత్తం చేశాం. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా మిత్ర ద్వారా పిల్లలకు స్కూల్ కిట్ అందచేత చేపట్టాం'. అని లోకేష్ వెల్లడించారు. ప్రభుత్వ విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం సన్నబియ్యంతో పెడుతున్నామని లోకేష్ ఈ సందర్భంగా తెలియచేశారు.

## వాళ్లను కలిసి ధైర్యం చెప్పా..



- విమాన ప్రమాదంపై ప్రధాని మోదీ

మన గళం, అహ్మదాబాద్ విమాన ప్రమాదం కారణంగా గాయపడి ఆస్పత్రిపాలైన వారిని, విమాన ప్రమాదం నుంచి బయటపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఏకైక వ్యక్తి రమేశ్ బిశ్వాస్ కుమార్‌ను ప్రధాని నరేంద్రమోదీ శుక్రవారం ఉదయం పరామర్శించారు. ఉదయం అహ్మదాబాద్‌కు 2

## 200 యుద్ధ విమానాలు.. 330 బాంబులు..




- వీడియో రిలీజ్ చేసిన ఇజ్రాయిల్ మిలిటరీ

మన గళం, టెహ్రాన్ : ఇజ్రాయిల్‌పై ప్రతీకార దాడికి దిగింది ఇరాన్. సుమారు వంద డ్రోన్లతో ఇరాన్ అటాక్ చేసినట్లు ఇజ్రాయిల్ పేర్కొన్నది. ఆ దాడులను తిప్పికొట్టేందుకు సన్నద్ధం అయినట్లు ఇజ్రాయిల్ తెలిపింది. శుక్రవారం తెల్లవారుజామున ఇరాన్‌పై ఇజ్రాయిల్ ఆకస్మిక దాడికి పాల్పడింది. అణ్వాయుధ కేంద్రాలు, అణు 2

## మాజీ సీఎం విజయ్ రూపానీతో మోదీ జ్ఞాపకాలు, కుటుంబానికి పరామర్శ



మన గళం, ప్రధాని నరేంద్రమోదీ గుజరాత్ మాజీ సీఎం విజయ్‌భాయ్ రూపానీ కుటుంబాన్ని కలిసి పరామర్శించారు. నిన్న జరిగిన ఘోర విమాన ప్రమాదంలో అసువులు బాసిన వాళ్లలో విజయ్ రూపానీ కూడా ఉన్న సంగతి తెలిసిందే. ప్రమాదం నేపథ్యంలో ఇవాళ గుజరాత్ వెళ్లిన ప్రధాని మోదీ ప్రమాదం జరిగిన స్థలాన్ని పరిశీలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రుల యోగక్షేమాలు అడిగారు. అనంతరం విజయ్ రూపానీ ఇంటికివెళ్లి కుటుంబసభ్యులతో తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా పీఎం 2



## భారత్ నుంచి అమెరికాకు ఐఫోన్ ఎగుమతులు

మన గళం, ఇంటర్నెట్ డెస్క్: అమెరికా-చైనా మధ్య కొనసాగుతున్న వాణిజ్య యుద్ధం, ప్రపంచ సరఫరా గొలుసు సమీకరణాల్లో కీలక మార్పులకు దారితీస్తోంది. చైనా ఉత్పత్తులపై అగ్రరాజ్యం విధించిన భారీ సుంకాల సెగ, ఇప్పుడు ప్రముఖ టెక్నాలజీ దిగ్గజం యాపిల్‌ను తాకింది. ఈ పరిణామాల 2 లో..

## కుమారుడి అడ్మిషన్ కోసం పటాన్‌చెరు వెళ్లిన పవన్ కల్యాణ్



మన గళం, అమరావతి : ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ శుక్రవారం సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులో పర్యటించారు. ఇక్కడ ఉన్న ప్రఖ్యాత ఇక్రిశాట్ క్యాంపస్‌లోని ఇంటర్నేషనల్ స్కూల్ ఆఫ్ హైదరాబాద్ (ఐఎస్‌హెచ్)ను ఆయన సందర్శించడం చర్చనీయాంశంగా మారింది. తన కుమారుడు మార్క్ శంకర్ అడ్మిషన్ నిమిత్తమే పవన్ కల్యాణ్ ఈ పాఠశాలకు వెళ్లినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది. కాగా, పాఠశాలలో అడ్మిషన్‌కు సంబంధించిన వివరాలను పవన్ అడిగి తెలుసుకున్నారని, అక్కడి సౌకర్యాలను కూడా పరిశీలించారని సమాచారం. ఇటీవల పవన్ కల్యాణ్ కుమారుడు మార్క్ శంకర్ సింగపూర్‌లోని పాఠశాలలో అగ్నిప్రమాదం బారినపడిన విషయం తెలిసిందే. ఈ సంఘటన నేపథ్యంలోనే, కుమారుడి చదువుల కోసం హైదరాబాద్‌లోని ప్రత్యామ్నాయాలను పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే పటాన్‌చెరులోని ఐఎస్‌హెచ్‌ను ఆయన సందర్శించి ఉంటారని భావిస్తున్నారు.

## మాజీ మంత్రి పేర్ని నానిపై కొల్లు రవీంద్ర ఫైర్



మన గళం, అమరావతి : వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి పేర్ని నానిపై రాష్ట్ర గనులు, అటవీ, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. పేర్ని నాని పాపం పండిందని, గత ఐదేళ్లలో ఆయన దోచుకున్న అవినీతి సొమ్మును కక్కిస్తామని, వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఘాటుగా హెచ్చరించారు. దమ్ముంటే విచారణకు సిద్ధంగా ఉండాలని సవాల్ విసిరారు. "గత ఐదేళ్ల పాలనలో ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేసి, బందరు 2లో..

## వాతావరణ కేంద్రం హెచ్చరిక..

- వచ్చే 4 రోజులు ఉరుములు, మెరుపులతో దంచి కొట్టుడే!



అమరావతి,
మన గళం,: ఉత్తరకోస్తాంధ్ర ఆనుకుని ఉన్న దక్షిణ ఒడిశా మీదుగా సముద్ర మట్టానికి 5.8 కిలోమీటర్ల ఎత్తు వరకు ఉపరితల ఆవర్తనం కొనసాగుతుంది. దీని నుంచి ఛత్తీస్ గఢ్, మరాఠ్వాడ, ఇంటీరియర్ కర్ణాటక వరకు ద్రోణి కొనసాగుతుంది. వీటి ప్రభావంతో రానున్న నాలుగు రోజులు రాష్ట్రంలో ఓ మోస్తరు నుంచి భారీగా వర్షాలు కురిసే అవకాశం ఉంది. రాగల నాలుగు రోజులు తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో ఉరుములు మెరుపులుతో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. నేడు (జూన్ 13) పార్వతీపురంమన్యం, అల్లూరి సీతారామరాజు, కాకినాడ, ఎన్టీఆర్, గుంటూరు,బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నంద్యాల, అనంతపురం జిల్లాల్లో కొన్నిచోట్ల పిడుగులతో కూడిన మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తు నిర్వహణ సంస్థ తెలిపింది.

## కర్ణాటకలో లారీని ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు..



మన గళం, హైదరాబాద్: కర్ణాటకలోని హొసోకోట వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు నుంచి బెంగళూరు వెళ్తున్న ఆర్టీసీ బస్సు.. శుక్రవారం తెల్లవారుజామున హొసోకోట వద్ద లారీని ఢీకొట్టింది. దీంతో మూడు నెలల బాబు సహా ఆరుగురు మృతిచెందారు. మరో 16 మంది ప్రయాణికులు గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపడ్డారు. క్షతగాత్రులను దవాఖానకు తరలించారు. మృతుల్లో

## వాతావరణ కేంద్రం హెచ్చరిక..

**మొదటి పేజీ తరువాయి** మోస్తరు నుంచి భారీగా వర్షాలు కురిసే అవకాశం ఉంది. రాగల నాలుగు రోజులు తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో ఉరుములు మెరుపులుతో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. నేడు (జూన్ 13) పార్వతీపురంమన్యం, అల్లూరి సీతారామరాజు, కాకినాడ, ఎన్టీఆర్, గుంటూరు,బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నంద్యాల, అనంతపురం జిల్లాల్లో కొన్నిచోట్ల పిడుగులతో కూడిన మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తు నిర్వహణ సంస్థ తెలిపింది. మిగతా జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది. రేపు శనివారం (జూన్ 14) అల్లూరి సీతారామరాజు అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి జిల్లాల్లో కొన్నిచోట్ల మోస్తారు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. పార్వతీపురంమన్యం, విశాఖపట్నం, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు,బాపట్న పల్నాడు, ప్రకాశం, నంద్యాల, వైఎస్ఆర్ కడప జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఇక గురువారం సాయంత్రం 7 గంటల సమయానికి తూర్పుగోదావరి జిల్లా మలకపల్లిలో 64.5 మిమీ, పల్నాడు జిల్లా మాచర్లలో 61.7మి. మీ, కాకాణిలో 55మి.మీ., చిత్తూరు జిల్లా రెడ్డిగుంటలో 54మి. మీ., తిరుపతి జిల్లా భీములవారిపాలెంలో 47.5మి.మీ. చొప్పున అధిక వర్షపాతం నమోదైంది. ఈ రోజు తెలంగాణ లోని జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాలలో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో గంటకు 40 నుండి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులతో కూడిన మోస్తారు వర్షం కురిసే అవకాశం ఉంది. మరోవైపు శుక్రవారం (జూన్ 13) తెలంగాణలోని నల్లగొండలో గరిష్టంగా 37 డిగ్రీలు, మహబూబ్ నగర్లో కనిష్టంగా 27.1 డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది.

టెహ్రాన్ : ఇజ్రాయిల్‌పై ప్రతీకార దాడికి దిగింది ఇరాన్. సుమారు వంద డ్రోన్లతో ఇరాన్(%×త్ఖుఅ ణతీశీఅవం%) అటాక్ చేసినట్లు ఇజ్రాయిల్ పేర్కొన్నది. ఆ దాడులను తిప్పికొట్టేందుకు సన్నద్ధం అయినట్లు ఇజ్రాయిల్ తెలిపింది. శుక్రవారం తెల్లవారుజామున ఇరాన్‌పై ఇజ్రాయిల్ ఆకస్మిక దాడికి పాల్పడింది. అణ్వాయుధ కేంద్రాలు, అణు శాస్త్రవేత్తలను, సీనియర్ మిలిటరీ వ్యక్తులను ఇజ్రాయిల్ టార్గెట్ చేసింది. అయితే తమ ఆపరేషన్ సక్సెస్ అయినట్లు ఇజ్రాయిల్ వెల్లడించింది. అణ్వాయుధులను ఇరాన్ డెవలప్ చేస్తున్నట్లు ఇజ్రాయిల్ ఆరోపించింది. ఇజ్రాయిల్ వైమానిక దళానికి చెందిన యుద్ధ విమానాల వీడియోను ఐడీఎఫ్ రిలీజ్ చేసింది. ఇరాన్‌పై జరిగిన దాడుల్లో సుమారు 200 ఐఏఎఫ్ విమానాలు పాల్గొన్నట్లు ఇజ్రాయిల్ మిలిటరీ చెప్పింది. ఆ ఫైటర్ విమానాలు సుమారు 330 బాంబులను జార విడిచాయి. సుమారు వంద ప్రదేశాల్లో వాటిని పేల్చినట్లు ఇజ్రాయిల్ పేర్కొన్నది. ఇజ్రాయిల్ విమానాలకు చెందిన వీడియోను రిలీజ్ చేశారు. ఇరాన్ ప్రయోగించిన డ్రోన్లు ఇజ్రాయిల్‌కు చేరుకునేందుకు కొన్ని గంటల సమయం పట్టనున్నది.

## వాళ్లను కలిసి ధైర్యం చెప్పా..

**మొదటి పేజీ తరువాయి** వెళ్లిన ప్రధాని మోదీ.. ప్రమాద స్థలికి వెళ్లి పరిశీలించారు. అనంతరం సివిల్ హాస్పిటల్‌కు వెళ్లి క్షతగాత్రులను పరామర్శించారు. విమానం గురువారం మధ్యాహ్నం బీజే మెడికల్‌కు చెందిన యూజీ మెస్ బిల్డింగ్‌పైపడి కూలిపోయింది. ఈ ప్రమాదంలో విమానంలోని 242 మందికిగాను 241 మంది మరణించారు. రమేశ్ బిశ్వాస్ అనే ఒక వ్యక్తి మాత్రమే ప్రాణాలతో బయటపడ్డాడు. అతనిప్పుడు అహ్మదాబాద్‌లోని సివిల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. అదేవిధంగా ప్రమాద సమయంలో విమానం ఢీకొట్టిన బిల్డింగులో ఉన్న పలువురు కూడా మరణించారు. మరికొంత మంది గాయపడ్డారు. వాళ్లు కూడా అహ్మదాబాద్‌లోని సివిల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఉదయం ఆస్పత్రికి వెళ్లిన ప్రధాని మోదీ వారిని పరామర్శించారు. ఈ విపత్కర పరిస్థితుల్లో బాధితులకు, బాధితుల కుటుంబాలకు తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. యావత్ భారత దేశం బాధితులు త్వరగా కోలుకోవాలని కోరుకుంటోందని పేర్కొన్నారు. ఈ మేరకు ప్రధాని తన ఎక్స్ ఖాతాలో ఒక పోస్టు చేశారు.

## మాజీ సీఎం విజయ్ రూపానీతో మోదీ జ్ఞాపకాలు, కుటుంబానికి పరామర్శ

**మొదటి పేజీ తరువాయి** సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా పీఎం మోదీ.. విజయ్‌భాయ్ మన మధ్య లేరనేది ఊహించలేనిదన్నారు. తనకు దశాబ్దాలుగా ఆయన తెలుసన్న మోదీ.. భుజం భుజం కలిపి.. తామిద్దరం కలిసి పనిచేశామని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. అత్యంత సవాలుతో కూడిన సమయాల్లో కూడా విజయ్‌భాయ్ వినయపూర్వకంగా కష్టపడి పనిచేసేవారని మోదీ అన్నారు. పార్టీ సిద్ధాంతానికి దృఢంగా కట్టుబడి ఉండేవారని, ఉన్నత స్థాయికి ఎదిగి, వివిధ బాధ్యతలను నిర్వహించి, గుజరాత్ ముఖ్యమంత్రిగా ఎంతో శ్రద్ధాశక్తులతో సేవలందించారని మోదీ కీర్తించారు. రాజ్‌కోట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో అయినా, రాజ్యసభ ఎంపీగా అయినా, రాష్ట్ర బిజెపి అధ్యక్షుడిగా అయినా, క్యాబినెట్ మంత్రిగా, రాష్ట్ర ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగా అయినా, ఆయనకు కేటాయించిన ప్రతి బాధ్యతలోనూ ఆయన ఎల్లప్పుడూ ఒక ప్రత్యేకమైన ప్రతిభను కనబరిచారని మోదీ చెప్పారు. విజయ్‌భాయ్ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆయనతో కలిసి పనిచేసే అవకాశం తనకు లభించిందని, గుజరాత్ అభివృద్ధి ప్రయాణాన్ని ముందుకు తీసుకెళ్లడానికి ఆయన అనేక చర్యలు తీసుకున్నారని ప్రధాని మోదీ అన్నారు. వాటిలో 'ఈజ్ ఆఫ్ లివింగ్' ముఖ్యమైనదని చెప్పారు. ఆయనతో జరిగిన సమావేశాలు, చర్చలు ఎల్లప్పుడూ గుర్తుండి పోతాయని మోదీ బాధాతప్త హృదయంతో అన్నారు. ఓం శాంతి.. అంటూ మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## 200 యుద్ధ విమానాలు.. 330 బాంబులు..


**మొదటి పేజీ తరువాయి** శాస్త్రవేత్తలను, సీనియర్ మిలిటరీ వ్యక్తులను ఇజ్రాయిల్ టార్గెట్ చేసింది. అయితే తమ ఆపరేషన్ సక్సెస్ అయినట్లు ఇజ్రాయిల్ వెల్లడించింది. అణ్వాయుధులను ఇరాన్ డెవలప్ చేస్తున్నట్లు ఇజ్రాయిల్ ఆరోపించింది. ఇజ్రాయిల్ వైమానిక దళానికి చెందిన యుద్ధ విమానాల వీడియోను ఐడీఎఫ్ రిలీజ్ చేసింది. ఇరాన్‌పై జరిగిన దాడుల్లో సుమారు 200 ఐఏఎఫ్ విమానాలు పాల్గొన్నట్లు ఇజ్రాయిల్ మిలిటరీ చెప్పింది. ఆ ఫైటర్ విమానాలు సుమారు 330 బాంబులను జార విడిచాయి. సుమారు వంద ప్రదేశాల్లో వాటిని పేల్చినట్లు ఇజ్రాయిల్ పేర్కొన్నది. ఇజ్రాయిల్ విమానాలకు చెందిన వీడియోను రిలీజ్ చేశారు. ఇరాన్ ప్రయోగించిన డ్రోన్లు ఇజ్రాయిల్‌కు చేరుకునేందుకు కొన్ని గంటల సమయం పట్టనున్నది.

## కర్ణాటకలో లారీని ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు..



**మొదటి పేజీ తరువాయి** ఢీకొట్టింది. దీంతో మూడు నెలల బాబు సహా ఆరుగురు మృతిచెందారు. మరో 16 మంది ప్రయాణికులు గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపడ్డారు. క్షతగాత్రులను దవాఖానకు తరలించారు. మృతుల్లో కేశవరెడ్డి (44), తులసి (21), ప్రణతి (4), మూడు నెలల బాబు ఉన్నారని చెప్పారు. వీరంతా చిత్తూరు జిల్లాకు గంగాధర నెల్లూరు నియోజకవర్గాని చెందిన వారిగా గుర్తించారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నది.

## మాజీ మంత్రి పేర్ని నానిపై కొల్లు రవీంద్ర ఫైర్



**మొదటి పేజీ తరువాయి** నియోజకవర్గాన్ని పూర్తిగా భ్రష్టు పట్టించారు. ఇప్పుడు ఓటమి తర్వాత కూడా బుద్ధి రాలేదు. అరెస్ట్ భయంతో పిచ్చి ప్రేలాపనలు చేస్తున్నారు. వైసీపీ ప్రభుత్వంలో పేర్ని నాని ఒక బ్రోకర్‌లా వ్యవహరించారు" అని కొల్లు రవీంద్ర ధ్వజమెత్తారు.


పేర్ని నాని హయాంలో జరిగిన అక్రమాలను ఒక్కొక్కటిగా ప్రస్తావిస్తూ, వాటిపై త్వరలో పూర్తి ఆధారాలతో ప్రజల ముందుకొస్తామని మంత్రి తెలిపారు. టిడ్కో ఇళ్ల నిర్లక్ష్యం: "పేదలపై నిజంగా ప్రేమ ఉంటే మచిలీపట్నంలో 6,400 టిడ్కో ఇళ్లను ఎందుకు పూర్తిచేసి లబ్ధిదారులకు అందించలేదు? ఐదేళ్లలో వాటిని పట్టించుకోకుండా ఇప్పుడు కబుర్లు చెబుతున్నారు" అని నిలదీశారు. సీఆర్‌జెడ్ భూముల కేటాయింపులు: "2023లో బదిలీ అయిన తహసీల్దార్‌తో 2024లో ఎన్నికల ముందు సీఆర్‌జెడ్ భూముల్లో ఇళ్ల పట్టాలు ఎలా ఇప్పించారు? ఇది చట్టవిరుద్ధమని న్యాయస్థానాలు సైతం తప్పుబట్టాయి" అని కొల్లు రవీంద్ర గుర్తుచేశారు. భూ సేకరణలో అవినీతి: "ఇళ్ల స్థలాల పేరుతో అధిక ధరలకు భూములు కొనుగోలు చేయించి, పేర్ని నాని, ఆయన అనుచరులు కమీషన్లు దండుకున్నారు. మచిలీపట్నం మెడికల్ కాలేజీ భూముల కొనుగోలు వ్యవహారంలో ఏకంగా రూ.8 కోట్ల మేర అవకతవకలు జరిగాయని కాగ్ నివేదిక కూడా స్పష్టం చేసింది. ఈ అక్రమాలపై సమగ్ర విచారణ జరిపిస్తాం" అని హెచ్చరించారు. బియ్యం కుంభకోణం: "పేదలకు అందాల్సిన 8000 బియ్యం బస్తాలను స్వాహా చేసి, ఇప్పుడు బుకాయించడం సిగ్గుచేటు. దీనిపైనా చర్యలు తప్పవు" అని అన్నారు.

బందరు పోర్టు విషయంలో పేర్ని నానిపై కొల్లు రవీంద్ర మరింత తీవ్ర ఆరోపణలు చేశారు. "2006లోనే బందరు పోర్టును అమ్మేసేందుకు పేర్ని నాని ప్రయత్నించారు. అప్పుడు ప్రజల పోరాటంతోనే బందరు పోర్టును సాధించుకున్నాం. మరి గత ఐదేళ్లలో ఈ పోర్టును ఎందుకు పూర్తి చేయలేకపోయారు? పోర్టు నిర్మాణ పనులను నత్తనడకన సాగించి, కమీషన్లు దండుకున్నారు. ఇప్పుడు ఓడిపోయాక పోర్టుపై ప్రేమ ఒలకబోస్తున్నారు" అని ఎద్దేవా చేశారు. తమ కూటమి ప్రభుత్వం 2026 నాటికి బందరు పోర్టును పూర్తి చేసి చూపిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బందరును పర్యాటక, క్రీడా కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు. పోర్టు పూర్తయితే వేలాది మందికి ఉద్యోగాలు వస్తాయన్నారు.

**– అసెంబ్లీలో నిలదీస్తా**

"నియోజకవర్గానికి పట్టిన అతిపెద్ద శనిగ్రహం పేర్ని నాని. ఆయన సానుభూతి రాజకీయాలకు కాలం చెల్లింది. ప్రజలు తిరస్కరించినా ఆయనకు బుద్ధి రాలేదు. తప్పు చేసి ఇతరులపై బురద జల్లే ప్రయత్నం చేయడం సిగ్గుమాలిన చర్య. ఆయన అవినీతి చిట్టాను త్వరలో ప్రజల ముందు ఉంచుతాం. అసెంబ్లీలో కూడా చొక్కా పట్టుకుని నిలదీస్తా," అని కొల్లు రవీంద్ర సంచలన వ్యాఖ్యలు చేశారు. తప్పు చేసిన వారు ఎంతటివారైనా చట్టం ముందు దోషులుగా నిలబెట్టి, శిక్ష పడేలా చేస్తామని, దోషులు ఎవరైనా కఠిన చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ తనకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చారని, అవినీతిపరుల భరతం పడతామని అన్నారు.

## భారత్ నుంచి అమెరికాకు ఐఫోన్ ఎగుమతులు




నేపథ్యంలో, యాపిల్ సంస్థ తన ఉత్పత్తి వ్యూహంలో కీలక మార్పులు చేస్తూ, అమెరికాకు 'మేడ్ ఇన్ ఇండియా' ఐఫోన్లను భారీగా ఎగుమతి చేస్తోంది. చైనాకు ఇది ఒకరకంగా గట్టి దెబ్బేనని చెప్పాలి.


**– అమెరికా మార్కెట్‌కు భారత ఐఫోన్ల జోరు**

గతంలో భారత్ లో తయారైన ఐఫోన్లను యాపిల్ సంస్థ నెదర్లాండ్స్, యూకే వంటి ఐరోపా దేశాలకు ఎక్కువగా ఎగుమతి చేసేది. ఇప్పుడు చైనాపై అమెరికా టారిఫ్ లు పెంచడంతో యాపిల్ కూడా అందుకు అనుగుణంగా ప్లాన్ మార్చింది. భారత్ లో తయారైన ఐఫోన్లను అమెరికాకు రికార్డు స్థాయిలో ఎగుమతి చేస్తోంది. గణాంకాల ప్రకారం, ఈ ఏడాది మార్చి నుంచి మే నెల మధ్య భారత్ నుంచి ఎగుమతి అయిన మొత్తం ఐఫోన్లలో ఏకంగా 97 శాతం అమెరికా గడ్డపైనే అడుగుపెట్టడం గమనార్హం. దీని విలువ సుమారు 3.2 బిలియన్ డాలర్లు (భారత కరెన్సీలో దాదాపు రూ. 26,600 కోట్లు). ప్రత్యేకించి మార్చి నెలలో 1.3 బిలియన్ డాలర్లు, మే నెలలో 1 బిలియన్ డాలర్ల విలువైన భారతీయ ఐఫోన్లు అమెరికాకు చేరాయి. ఈ దూకుడు ఇంతటితో ఆగలేదు. ఈ ఆర్థిక సంవత్సరం తొలి ఐదు నెలల్లోనే (జనవరి–మే) అమెరికాకు జరిగిన ఐఫోన్ల ఎగుమతుల విలువ 4.4 బిలియన్ డాలర్లకు (సుమారు రూ. 36,600 కోట్లు) చేరింది. ఇది గత ఏడాది (2024) మొత్తం ఎగుమతులైన 3.7 బిలియన్ డాలర్ల రికార్డును ఇప్పటికే అధిగమించడం, పరిస్థితి తీవ్రతకు, యాపిల్ వ్యూహాత్మక మార్పుకు అద్దం పడుతోంది. చైనా నుంచి దిగుమతి అయ్యే ఐఫోన్లపై అధిక సుంకాల భారం పడుతుండటంతో, యాపిల్ ఈ ప్రత్యామ్నాయ మార్గాన్ని ఎంచుకుంది.

## కొమ్మినేనికి సంబంధం లేని వ్యాఖ్యలు ఆపాదించారని జగన్ విమర్శ

### అమరావతి మహిళలపై వ్యాఖ్యల కేసులో కొమ్మినేనికి సుప్రీంకోర్టులో ఊరట

మన గళం, అమరావతి : అమరావతి మహిళలపై అనుచిత వ్యాఖ్యల కేసులో సీనియర్ పాత్రికేయుడు, సాక్షి చానల్ న్యూస్ యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావుకు సుప్రీంకోర్టులో ఊరట లభించడంపై వైసీపీ అధినేత జగన్ స్పందించారు. "సత్యమేవ జయతే" అంటూ ట్వీట్ చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావు గారిని వెంటనే విడుదల చేయాలంటూ సుప్రీంకోర్టు ఆదేశాలు చంద్రబాబు గారికి పెద్ద చెంపపెట్టు. నిరంకుశంగా, అప్రజాస్వామికంగా, అరాచకంగా వ్యవహరిస్తున్న చంద్రబాబుకు న్యాయస్థానం గట్టిగా బుద్ధిచెప్పింది. ప్రాథమిక హక్కులకు, స్వేచ్ఛకు ఈ అరెస్టు తీవ్ర భంగకరమని కోర్టు చెప్పడం ముదావహం. అమరావతి నిర్మాణం పేరిట వేల కోట్ల అవినీతి నుంచి, తన పాలనా వైఫల్యాల నుంచి, క్షీణించిన లా అండ్ ఆర్డర్ పరిస్థితులపై తీవ్రంగా చర్చ జరుగుతున్న నేపథ్యంలో ప్రజల దృష్టిని మళ్లించడానికి తన ఎల్లో ముఠాతో కలిసి చంద్రబాబుగారు కృత్రిమ వివాదాన్ని సృష్టించారు. అబద్ధాలు, మోసాలతో కూడిన పాలననుంచి మళ్లించడానికి, తాను చేయని వ్యాఖ్యలను కొమ్మినేని గారికి ఆపాదించి, దానిచుట్టూ తన ఎల్లో గ్యాంగ్‌ద్వారా పథకం ప్రకారం విషప్రచారం చేయించారు. వాటిని పట్టుకుని రాష్ట్రవ్యాప్తంగా రౌడీయిజం చేశారు, ఆస్తులను ధ్వంసం చేశారు. మహిళల నిరసన పేరుతో ఒక ముసుగు వేసుకుని సాక్షి మీడియా యూనిట్ ఆఫీసులమీద, కార్యాలయాలమీద అరాచకంగా దాడులు చేయించారు. మీడియా స్వేచ్ఛను, ప్రజాస్వామ్యాన్ని కాలరాశారు. చంద్రబాబుగారు తన తప్పును తెలుసుకోకుండా ఇంకా ఆ వ్యాఖ్యలను వైసీపీకి, సాక్షి మీడియాకు ఆపాదిస్తూ జుగుప్సాకరంగా మాట్లాడ్డంతోనే ఆయన రాజకీయ లబ్ధికోసం ఈ కుట్రపన్నారని అర్థం అవుతోంది.




యాంకర్‌గా వ్యవహరించిన కొమ్మినేని గారికి విశ్లేషకుడి వ్యాఖ్యలతో ఏం సంబంధం అంటూ? ఇవాళ సుప్రీంకోర్టు ఇచ్చిన ఆర్డర్ చంద్రబాబు కుట్రను బద్దలు చేసింది, ఎండగట్టింది. తద్వారా ఆంధ్రప్రదేశ్‌లో అక్రమ అరెస్టుల అంశం మరోసారి దేశం దృష్టికి వెళ్లింది. వక్రీకరణలు, అబద్ధాలు ఎల్లకాలం చెల్లుబాటు కావు.... సత్యమేవ జయతే" అంటూ జగన్ పేర్కొన్నారు.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# నూతన కార్యవర్గాన్ని అభినందించిన మాజీ రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేష్

మన గళం,కర్నూలు : అలంపూర్ ఆర్యవైశ్య వాసవి నిత్యాన్న సత్రం నూతన కార్యవర్గ సభ్యులను మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ ఈరోజు తన కార్యాలయంలో అభినందించారు. ఆర్యవైశ్య నిత్యాన్న సత్రం నూతన కార్యవర్గ సభ్యులుగా, ఈరోజు అలంపూర్ నందు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం వారు ఆర్యవైశ్య కుల పెద్ద మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ ని ఆయన కార్యాలయంలో కలిసి ఆశీర్వాదాలు అందుకున్నారు. నూతన అధ్యక్షునిగా చిలుకూరు రమేష్, గౌరవ చైర్మన్గా సిద్ధ నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా చిలుకూరు నాగరాజు, కోశాధికారిగా ఇల్లూరు వెంకట రామయ్య శెట్టి, తదితరులతో పాటు 60 మంది సభ్యులు నూతన కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. వీరందరినీ మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అభినందించి, సత్కరించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ అలంపూర్ నిత్యాన్న సత్రం సముదాయంలో నూతనంగా కళ్యాణ మండపాన్ని నిర్మిస్తామన్నారు. నిత్యాన్న సత్ర అభివృద్ధికి నిరంతరం కృషి



చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు ఇల్లూరు లక్ష్మయ్య, నాగేళ్ళరాజగోపాల్, వాయిగండ్ల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయంలో ప్రత్యేక పూజలు



మన గళం,కర్నూలు రూరల్ : శుక్రవారం రాహుకాల సమయంలో కర్నూలు నగరంలోని స్థానిక గుత్తి పెట్రోల్ బంకు సమీపంలో ఉన్న శ్రీ సూర్యనారాయణ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. మహా గౌరీ అమ్మవారి సన్నిధిలో రాహుకాల, దుర్గా పూజ, లలితా సహస్రనామ పారాయణం, జరిగింది. అనంతరం భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలి

మన గళం,కర్నూలు సిటీ : ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం కర్నూలు జిల్లా కమిటీ సమావేశం శుక్రవారం స్థానిక సంఘం జిల్లా కార్యాలయం వీరనారి రజక ఐలమ్మ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు సి. ముక్కన్న అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి జిల్లా ప్రధాన కార్యదర్శి సి.గురుశేఖర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు రజక వృత్తిదారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఎన్నికల మేనిఫెస్టో లో పెట్టిన వాటిని ఏ ఒక్కటి కూడా నేటికీ అమలు చేయలేదన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు రజక కార్పొరేషన్ నిధుల కేటాయింపు దేవాదాయ శాఖలో రజక వృత్తిదారులకు కమిటీలు స్థానం, కుంటలు, చెరువులు జీవో నెంబర్ 343 ప్రకారం అమలు సామాజిక రక్షణ చట్టం చట్టసభల్లో నామినేటెడ్ పోస్టులు, విశ్వకర్మ కౌశల్య యోజన పథకం ద్వారా లబ్ది పొందిన వారికి రుణాలు పనిముట్లు ఇస్తామని చెప్పి ఎన్నికల ముందు వాగ్దానం చేసిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయిన ఏ ఒక్కటి కూడా అమలు నోచుకోలేదని విమర్శించారు. సంవత్సరం పూర్తయిన కూటమి ప్రభుత్వం సంబరాలు చేసుకోవడం తప్ప ఇచ్చిన హామీలను అమలుపరచడంలో విఫలం అయిందని కావున రాబోయే కాలంలో ఇచ్చిన హామీలను అమలుపరచడం కొరకు ఉద్యమాలకు సంసిద్ధం కావాలని వారు కోరారు. స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాల పూర్తయిన నేటికీ కూడా రజక వృత్తి దారులపై దాడులు, సాంఘిక బహిష్కరణలు జరుగుతూనే ఉన్నాయి. వీటిని అరికట్టేందుకు ఎస్సీ ఎస్టీ తరహాలో సామాజిక రక్షణ చట్టం చేయాలని వారు కోరారు. వృత్తికి అవసరమైనటువంటి ప్రాంతంలో దోబీగాట్లు నిర్మించాలని, నిధులు కేటాయించి పూర్తి చేయాలని, జీవో నెంబర్ 27 ప్రకారం ప్రభుత్వ శాఖల్లో ఉన్న దోబీ పోస్టును రజక వృత్తిదారులతో భర్తీ చేయాలని జీవో నెంబర్ 6 ప్రకారం ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లా రజక వెల్ఫేర్ కమిటీ సమావేశం జరిపి జిల్లాలో ఉన్న రజక వృత్తిదారులు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలను చర్చించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని తెలుగుదేశం కూటమి ప్రభుత్వం సంవత్సరం అయినా ఇప్పటివరకు ఎక్కడ కూడా వెల్ఫేర్ కమిటీ సమావేశాలు వేసిన పాపాన పోలేదు. కావున తక్షణమే సమావేశాలు జరిపి రజక వృత్తిదారుల సమస్యలను పరిష్కారానికి కృషి చేయాలని వారు కోరారు లేనియెడల రాబోయే కాలంలో వృత్తిదారులను ఐక్యం చేసి పోరాటాలకు సిద్ధం కావాలని వారు రజక వృత్తిదారులకు పిలుపునివ్వడం జరిగింది. రజక కార్పొరేషన్ చైర్మన్ గా 8 నెలలు పూర్తి అయింది కానీ రజక వృత్తిదారుల సమస్యని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రజక కార్పొరేషన్ నిధులను కేటాయించడంలో శ్రద్ధ చూపడం లేదు బిజెపి నరేంద్ర మోదీ జపమ్ చేయడం తప్ప రజక సామాజిక వర్గ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించే విధంగా కృషి చేయడం లేదు. ఈ సమావేశంలో జిల్లా ట్రెజరర్ సిహెచ్. శ్రీనివాసులు, న్యూ సిటీ కార్యదర్శి శేషాద్రి, అధ్యక్షుడు సి .రాముడు ఓల్డ్ సిటీ అధ్యక్ష కార్యదర్శులు జయమ్మ, సి. శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్. శేఖర్ బాబు, సహకార దర్శి సి. ఈరన్న ,జిల్లా కమిటీ సభ్యులు ఉరుకుందు. ఎల్లయ్య. రమణ.రేణుక.శీవరాముడు.శ్రీనివాసులు.రమేష్.ఆంజి.చంద్రప్ప.నాగేంద్ర.గోపాల్. వెంకటేశ్వర్లు. సంజీవ్. చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మోసం చేసిన కూటమి ప్రభుత్వం

- తల్లికి వందనంకి అర్హులైన ప్రతి విద్యార్థికి 15 వేలివ్వాలి
- పాఠశాల,కళాశాల అభివృద్ధి పేరుతో రూ. 2 వేలు కోత విధించటాన్ని వెనక్కి తీసుకోవాలి




మన గళం,కర్నూలు రాజవిహార్ : తల్లికి వందనం పథకంలోని నిబంధనలు పెట్టడాన్ని నిరసిస్తూ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కర్నూలు జిల్లాలోని సుందరయ్య సర్కిల్లో ఎస్ఎఫ్ఐ కమిటీ నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి నగర కార్యదర్శి సాయి ఉదయ అధ్యక్షత వహించగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అబ్దుల్లా రంగప్ప మాట్లాడుతూ 2024 ఎన్నికలప్పుడు ప్రస్తుత విద్యా శాఖ మంత్రి లోకేష్ గారు ప్రతి విద్యార్థికి ఎలాంటి నిబంధనలు లేకుండా 15వేల రూపాయలు నేరుగా తల్లి బ్యాంక్ ఖాతాలో జమచేస్తామని చెప్పి ప్రస్తుతం తల్లికి వందనం అమలుకు నిబంధనలు చూసి ప్రజలు వపోతున్నారు.అధికారులు కాని మంత్రులు కాని సందర్భంలో ప్రస్తావన రాని జీఓ 26,27 నిన్నటికి నిన్న గుర్తుకు రావటానికి గల కారణం ఈ పథకానికి అర్హులుగా ఉన్న విద్యార్థులను అనర్హులుగా గుర్తించడానికి చేసిన కుట్రపూరిత చర్యేనన్నారు. పైగా విద్యార్థుల లెక్కలు చెప్పేందుకు దేశంలో యూడైస్ డేటానే ప్రామాణికంగా మంది విద్యార్థులు ఉన్నారన్న సమగ్ర సమాచారంలో సేకరించి విద్యార్థుల జాబితాన్ని తయారు చేయకుండా కేవలం రాష్ట్ర వ్యాప్తంగా 67.27,164 మంది లబ్దిదారులని చెప్పి, అందులో కూడా ఇచ్చేది మాత్రం 54,94,703 వస్తువ చేయడమంటే నిలువున విద్యార్థులు తల్లిదండ్రులను మోసం చేయడమేనని ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం రాష్ట్ర విద్యాశాఖ అధికారి సమగ్రమైన విద్యార్థుల సమాచారాన్ని సేకరించి ఒకటవ తరగతి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో చేరబోయే విద్యార్థులకు తల్లికి వందనం 15వేలు ఇవ్వాలి. జీవో 26, 27 ల ప్రకారం ఒక ఇంట్లో ఒకరు ఫీజు రీయింబర్స్మెంట్ పొందుతున్నట్లయితే, అదే ఇంట్లో ఇతరులకు తల్లికి వందనం వర్తించదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే ఉపకార వేతనాలు పొందే వారికీ పథకం రద్దు. కుటుంబానికి బియ్యం కార్డు లేకుంటే పథకం రాదు. కుటుంబ నెలవారీ ఆదాయం గ్రామీణులకు రూ.10 వేలు, పట్టణాల్లో రూ.12 వేలు మించితే పథకం ఇవ్వరు. మాగాణి 3 ఎకరాలు, మెట్ట అయితే 10 ఎకరాలు మించి ఉండరాదు. పట్టణాల్లో 1000 చ.అడుగుల స్థలం ఉన్నా, నాలుగు చక్రాల సొంత వాహనం ఉన్నా పథకం వర్తించదు. ప్రతి కుటుంబానికి ఏడాది విద్యుత్ వినియోగాన్ని పరిగణనలోకి తీసుకుని నెలకు 300 యూనిట్లు మించి విద్యుత్ వినియోగించి ఉంటే పథకం రాదు. ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షన్ పొందుతున్న వారు, గ్రామీణ ప్రాంతాల్లో రూ.10 వేలు, పట్టణాల్లో రూ.12 వేలు వేతనం పొందుతున్న వారికి పథకం రాదు.కేంద్ర ప్రాయోజిత పథకాల కింద ప్రీ–మెట్రిక్, పోస్ట్–మెట్రిక్ స్కాలర్షిప్ పరిధిలోకి వచ్చే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు ఆ పథకాల కింద ఆయా శాఖలు అందిస్తున్న మొత్తం మినహాయించి, మిగిలిన నగదును మాత్రమే 'తల్లికి వందనం' పథకం కింద చెల్లిస్తారు. సచివాలయాల్లో ప్రదర్శించిన లబ్దిదారుల జాబితాలో ఎవరిపై అయినా ఫిర్యాదులొస్తే పథకాన్ని ఆపివేయాలని ఈ నిబంధనలను పూర్తిగా వ్యతిరేకిస్తూ ఏదైతే ఎన్నికల్లో చెప్పిన విధంగా ప్రతి విద్యార్థికి 15వేల ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేదు పక్షంలో విద్యార్థులన్నీ కూడా కలుపుకొని రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు నగర అధ్యక్షులు అబుబక్కర్, నగర ఉపాధ్యక్షులు ఆర్యన్, మల్లేష్ నగర సహాయ కార్యదర్శి పృధ్వి, ఆదిత్య నగర కమిటీ సభ్యులు యోగి, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# జూలై 9న జరిగే జాతీయ సమ్మెను విజయవంతం చేయండి

-ఆటో కార్మికులకు పిలుపు
- (సిఐటియు) ప్రధాన కార్యదర్శి విజయ రామాంజనేయులు




మన గళం,కర్నూలు సిటీ : జూలై 9న జాతీయ సమ్మెను జయప్రదం చేయాలని ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు రవాణాశాఖ కార్యాలయాలను ప్రైవేట్ సంస్థలకు అప్పగించరాదని కోరుతూ, ప్రైవేటు సంస్థలు ఏర్పాటు చేస్తున్న ఆటోమేటిక్ టెస్టింగ్ స్టేషన్ (ఏటిసి) సెంటర్ లను ఏర్పాటు చేయరాదని,సెన్సార్ ఫిట్నెస్ ట్రాకులను వెంటనే రద్దు చేయాలని కోరుతూ ఏపీ ఆటో%ఆ% ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ నగర ఉపాధ్యక్షులు నాగరాజు అధ్యక్షతన స్థానిక సుర్జిత్ భవన్ నందు ఆటో యూనియన్ నగర కమిటీ సమావేశం జరిగింది ఈ కార్యక్రమానికి సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి ఎం విజయ రామాంజనేయులు గారు ఆటో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు రవి పి మహామూద్ గారు హాజరయ్యారు ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ రవాణా రంగాన్ని కుదేలు చేసి కార్మికులను కార్పొరేట్ల కింద బానిసలుగా మార్చే విధంగా కూటమి ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించాలని,రవాణా కార్యాలయాలను ప్రవేటీకరణ అడ్డుకోవాలని, నిరుద్యోగులకు లక్షల మందికి స్వయం ఉపాధినిచ్చే ట్రాన్స్ పోర్ట్ రంగాన్ని కాపాడుకోవాలని రానున్న రోజుల్లో జరిగే ఆందోళన కార్యక్రమాలను జయప్రదం చేయాలని రవాణా రంగంలో ప్రభుత్వం చేసిన అనేక మార్పులు వల్ల వాహన కార్మికులకు ఇబ్బందులుగా మారాయని అన్నారు. ఇప్పటికే రోజు రోజుకు పెరుగుతున్న నిత్యవసర సరుకుల ధరలు, ఆర్టీఏ చలానా రేట్లు,ఫైన్ లు, ఈ చలనాలు, సెన్సార్ చలానాలు,గ్రీన్ టాక్స్,రోడ్ టాక్స్ లు,పెరిగిన ఇన్సూరెన్స్ రేట్లు, పెరిగిన పెట్రోల్ డీజిల్ ధరల వలన ఈ ప్రభుత్వంపై ప్రజలు నమ్మకం సన్నగిల్లుతుందని వారు అన్నారు. ప్రభుత్వం నుండి ఎటువంటి సహకారం లేకపోయినా ఆటో కార్మికులు ప్రైవేట్ ఫైనాన్సులను ఆశ్రయించి అధిక వడ్డీలను బరాయిస్తూ సమాజానికి సేవ చేయడమే కాకుండా ప్రభుత్వానికి ఆదాయాన్ని తెచ్చి పెడుతున్నారని గుర్తు చేశారు, అలాంటి సంస్థలను ప్రైవేటు సంస్థలకు అప్పగించి మోటార్ కార్మికుల స్వయం ఉపాధిని దెబ్బతీసి ఓలా ఉబర్ లాంటి కార్పొరేట్ సంస్థలకు రవాణా రంగాన్ని అప్పజెప్పాలని మొన్న రోడ్డు భద్రత చట్టం పేరుమీద కార్మికులకు జైలు శిక్ష పడి, లక్షల రూపాయలు ఫైన్లు పడే విధానాలను అనుమతించమే కాకుండా ఇప్పుడు ఆర్టిఏ కార్యాలయాలను ప్రైవేటు వారికి అప్పజెప్పడం మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్టు ఉందని అన్నారు,ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు ఇచ్చి ఓట్లు వేయించి కొని గెలుపొందిన కూటమి ప్రభుత్వం ఓటు వేసి గెలిపించిన ప్రజా కార్మికుల పక్షాన ఉన్నదా లేక లేక కార్పొరేట్ల వైపు ఉన్నదా వివరించాలని వారు డిమాండ్ చేశారు, పేదల పక్షాన కార్మికుల పక్షాన ఉంటే తక్షణమే ప్రైవేటీకరణ ఏ టి సి సెంటర్ల విధానాలను రద్దుచేసి, రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు,లేదంటే ఆటో యూనియన్ సిఐటియు కార్మిక సంఘంగా ప్రభుత్వ వ్యతిరేక ఉద్యమాలు చేపడతామని వారు తెలియజేసారు,ప్రభుత్వము వెంటనే తమ నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోకపోతే పెద్ద ఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నగర నాయకులు దూదేకొండ కుమార్ వెంకటేష్ గోపాలకృష్ణ రామ్ మద్దయ్య త్యాగరాజు రామకృష్ణ బడే భాష నాగరాజు టి శ్రీనివాసులు నూర్ భాషా పాల్గొన్నారు.

# యాపిల్ ల్యాబ్ తనిఖీ



మన గళం,ఎమ్మిగనూరు : పట్టణంలోని యాపిల్ ల్యాబ్ ను డిప్యూటీ డి.ఎం.అండ్. హెచ్.ఓ సత్యవతి తనిఖీ చేశారు. శుక్రవారం ఆదోని డిప్యూటీ డీ.ఎం.అండ్. హెచ్.ఓ గత నెలలో జిల్లా అధికారులు ఈ ల్యాబ్ ను తనిఖీ చేసి ట్రేడ్ లైసెన్స్, ఫార్మసీ సర్టిఫికేట్, బయో మెడికల్ సర్టిఫికేట్ లు లేవని సిబ్బందికి షోకాజ్ నోటీసు ఇవ్వడం జరిగింది. తాజాగా సత్యవతి మరోసారి తనిఖీలు చేసి, ఈ డయాగ్నోస్టిక్ సెంటర్ కు అన్ని అనుమతులు ఉన్నాయని అన్నారు. ఎమ్మిగనూరులో ఉన్న రక్త పరీక్ష కేంద్రాలు, ప్రైవేట్ హాస్పిటల్స్, స్కానింగ్ సెంటర్ల యాజమాన్యం అన్ని శాఖల అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. రెన్యూవల్ చేయించుకోలేని వారు కూడ రెన్యూవల్ చేసుకోవాలని సూచించారు

# మానవ దైనందిన జీవితంలో యోగ నిరంతర ప్రక్రియ కావాలి





- డోన్ ఆర్డీఓ నరసింహులు

మన గళం, కొలిమిగుండ్ల : ప్రతి మనిషి జీవితంలో యోగ నిరంతర ప్రక్రియ కావాలని డోన్ రెవెన్యూ డివిజన్ అధికారి నర్సింహులు పేర్కొన్నారు. శుక్రవారం కొలిమిగుండ్ల మండలంలోని బెలూం గుహల ఆవరణలో యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా దాదాపు 1850 మందితో నిర్వహించిన యోగా కార్యక్రమాన్ని ప్రారంభించారు. డిఎంహెచ్ఓ డా. వెంకటరమణ, జిల్లా పర్యాటక అధికారి సత్యనారాయణ, ఆయుష్ సీనియర్ మెడికల్ అధికారి యశోదరతో పాటు పలువురు జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డోన్ ఆర్డిఓ నరసింహులు మాట్లాడుతూ ప్రతి మానవుని దైనందిన జీవితంలో యోగా ప్రక్రియ నిరంతర సాధన కావాలని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగా కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని పుణ్యక్షేత్రాలలో నిర్వహించి భక్తులను, యాత్రికులను మమేకం చేసి యోగా కార్యక్రమంలో ఆరోగ్యాన్ని అందించాలన్నదే ప్రభుత్వ ఆశయమన్నారు. పర్యాటకరంగాన్ని అభివృద్ధి చేయాలన్న ప్రధానోద్దేశంతోనే జిల్లాలోని శ్రీశైలం, మహానంది తదితర పర్యాటక ప్రాంతాలలో యోగ విన్యాసాలు నిర్వహించుకోవడం జరిగిందన్నారు ఈ క్రమంలోనే భాగంగా బెలూం గుహల ఆవరణలో దాదాపు 1850 మందితో యోగా కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ప్రపంచంలో రెండో అతిపెద్ద, దేశంలో పొడవైన గుహలుగా ప్రసిద్ధి చెందిన బెలూం గుహల ఆవరణలో యోగాసనాలు వేయడం ఆనందకరంగా ఉందన్నారు. బెలూం గుహలకు భౌగోళిక వారసత్వ ప్రదేశంగా జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియాచే గుర్తింపు దక్కడం విశేషమని ఆర్డిఓ పేర్కొన్నారు. జిల్లాలో దాదాపు 8 లక్షల మంది యోగాంధ్ర అప్లో రిజిస్ట్రేషన్ చేయించుకున్నారన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా ఆర్డీవో కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. వెంకటరమణ మాట్లాడుతూ ఆహ్లాదకర వాతావరణంలో యోగాసనాలు వేయడం ఆనందకరంగా ఉందన్నారు. ఇలాంటి యోగా కార్యక్రమాలు ప్రతి వ్యక్తి నిత్యం ఆచరించి ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని డిఎంహెచ్ఓ ఈ సందర్భంగా కోరారు. జిల్లా ఆయుష్ శాఖ యోగ ట్రైనర్లు ప్రోటోకాల్ ప్రకారం యోగాంధ్ర కార్యక్రమంలో వృక్షాసనము, వక్రాసనము, సేతు బందాసనం, తాడాసనం, ఉత్తాన పాదాసనము, పవనముక్తాసనము, అర్ధ చక్రాసనం, శలభాసనము, ఉష్టాసనం, పాదహస్తానము, దండాసనము మొదలైన ఆసనాలను వేయించారు. అలాగే కపాలభాతి, అనులోమ విలోమ, శీతలి, భ్రామరి మొదలైన విధానాలతో ప్రాణాయామం చేయించారు.

# మీ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తా


–ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యునియన్ నాయకులకు
జిల్లా టిడిపి అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి హామీ

గత కొన్ని సంవత్సరముల నుండి మున్సిపల్ శాఖలో ఇంజనీరింగ్ కార్మికులు, అత్యవసర విభాగంలో పనిచేయుచున్న వారు ఈ రోజు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డిని జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో కలుసుకొని తమ సమస్యలను విన్నవించారు. వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కరం కోసం కృషిచేస్తానని వారికి కర్నూలు జిల్లా తెదేపా అధ్యక్షుడు ప్యాలకుర్తి తిక్కారెడ్డి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు తమ సమస్యలను ఒక్కొక్కటిగా ఆయన దృష్టికి వివరించారు. ముఖ్యంగా అత్యవసర విభాగం అయినటువంటి నీటి సరఫరా, వీది దీపాల కార్మికులకు ఇంజనీరింగ్ టెక్నికల్, నాన్టేక్నికల్ వారు రూ.,29,200, అలాగే 24,500 చెల్లించాలనీ, ప్రభుత్వ సంక్షే మ పథకాలు అమలు చేయ్యాలనీ, 15 సంవత్సరములు పైబడిన కార్మికులను క్రమబద్దీకరించాలనీ, 52 అధివారాలు, మరియు పండుగదినాల సెలవులు వర్తింపజేయాలనీ, విధినిర్వహణలో చనిపోయిన కార్మికునికి రూ. 10 లక్షలు, మరియు కుటుంభంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలనీ, అంగవైకల్యం పొందిన వారికి రూ. 5 లక్షలు మరియు వారి కుటుంభంలో ఒకరికి ఉద్యోగవకాశం కల్పించాలనీ, ప్రభుత్వ ఉద్యోగుల మాదిరి తమకు కూడా పదవి విరమణ వయస్సు 60 నుండి 62 సంవత్సరాలకు పెంచాలనీ, పదవి విరమణ తర్వాత ఇతర ఉ ద్యోగుల మాదిరి గ్రాడ్యుటీతోపాటు కనీస పెన్షన్ పదివేల రూ. ఇవ్వాలనీ పదవీ విరమణ తర్వాత వారి కుటుంభంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలనీ కూరుతూ వారు తమ డిమాండ్లను విన్నవించారు. దీనికి స్పందించిన తిక్కారెడ్డి తాను సంభందిత శాఖ మంత్రివర్యులు దృష్టికి, అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు దృష్టికి, సమస్యలను తీసుకొని వెళ్లి వారి ద్వారా సాధ్యమైనంత మేరకు పరిష్కారానికి కృషిచేస్తానని వారికి తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో పార్టీ నాయకులు జె. పుల్లయ్యచౌదరి, బెత కృష్ణుడు, యూనియన్ కర్నూలు జిల్లా అధ్యక్షులు యస్. మనోహర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగశేషులు, కోశాధికారి సునీల్, నగర అధ్యక్షులు జి. వెంకటేశ్వర్లు, యం. నారాయణ, పీరా, జి. మధు, మరియు కార్మికులు పాల్గొన్నారు.

# కబ్జా నుండి కాపాడండి




మన గళం,కర్నూలు పాతబస్తీ : కర్నూలు లోని రోజా దర్గా వద్దనున్న ఇసాక్ సనాఉల్లా ఖాద్రీతుల్ ఉలూం మదరసా స్థలం కబ్జా నుంచి కాపాడాలని ముస్లిం మత పెద్దలు కోరారు. రోజా వీదిలో దాదాపు 16 సెంట్లు మదరసా కు సంబంధించిన 1979 లో కొనుగోలు చేశామని కమిటీ సభ్యులు తెలిపారు. మదరసా కు పక్కన ఉన్న మసీదుకు ఎలాంటి సంబంధం లేదన్నారు. మదరసా కు చెందిన స్థలంలో మసీదుకు చెందిన ముతవల్లి ఉంటున్నారని ఆయన వెంటనే ఖాళీ చేయాలని వారు కోరారు. ఈ మదరసా కు సంబంధించిన డాక్యుమెంట్లు 2009 లో వచ్చిన వరదల్లో కొట్టుకుపోయాయన్నారు. కొందరు రాజకీయ అండతో తమపై పోలీసు స్టేషన్ లో తప్పుడు ఫిర్యాదు చేశారన్నారు.



# జిల్లా వ్యాప్తంగా ఈనెల 14 న యోగా ప్రదర్శనలు

- 6149 వేదికల్లో నిర్వహించే యోగా కార్యక్రమాల్లో అందరూ భాగస్వాములు కావాలి
- జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా

మన గళం,కర్నూలు కలెక్టరేట్ : యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా గుర్తించిన అన్ని వేదికల్లో ఈనెల 14న యోగా ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు పి. రంజిత్ బాషా పేర్కొన్నారు. శుక్రవారం యోగాంధ్ర నిర్వహణపై నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్లు,మండల స్పెషల్ ఆఫీసర్లు, ఎంపీడీవోలు, తహసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు తదితరులతో జిల్లా కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 14వ తేదీ శనివారం ఉదయం 07 గంటలకు జిల్లా వ్యాప్తంగా 6,149 వేదిక ల్లో నిర్వహించే యోగా ప్రదర్శనలు నిర్వహించాలని, ఆ మేరకు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. వేదికల వద్ద యోగా మ్యాట్లు, త్రాగునీరు, తదితర ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు,విద్యార్థులు, డ్వాక్రా మహిళలు, ఆన్లైన్ లో నమోదు చేసుకున్న యోగా ఔత్సాహికులు, యోగా శిక్షకులు చురుగ్గా ఈ కార్యక్రమంలో పాల్గొనేలా ప్రోత్సహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. జిల్లాలో ఇంతవరకు యోగాంధ్ర కార్యక్రమం లో పాల్గొనేందుకు 10,91, 993 మంది తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, వీరందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించేందుకు ప్రతి మండలానికి మండల స్పెషల్ ఆఫీసర్ తో పాటు మెడికల్ ఆఫీసర్, ఆయుష్ డాక్టర్లను నియమించామని,వీరు యోగాంధ్ర కార్యక్రమం విజయవంతం అయ్యేలా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. టెలి కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ఆర్డీవోలు భరత్ నాయక్, సందీప్ కుమార్, జడ్పి సీఈవో నాసర రెడ్డి, సెట్కూర్ సీఈవో వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# 22న రాష్ట్ర స్థాయి వర్క్ షాప్

మన గళం,కల్లూరు : ఆంధ్రప్రదేశ్ వాల్మీకీ బోయ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 22న రాష్ట్ర స్థాయి వర్క్ షాప్(చర్చా సమావేశం) జరుగనున్నట్లు ఆంధ్రప్రదేశ్ వాల్మీకీ బోయ సంఘం కల్లూరు మండల అధ్యక్షుడు పర్ల శివ తెలిపారు. శుక్రవారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ తమ జాతికి ఎస్టీ రిజర్వేషన్ సాధన కోసం ఈ సమావేశాన్ని నిర్వహించనున్నట్లు చెప్పారు. జూన్ 22వ తేదీ, ఆదివారం విజయవాడలోని మహర్షి వాల్మీకీ భవనంలో ఈ కార్యక్రమం జరుగనుందని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో చారిత్రక,సమకాలీన,అనుభావిక ఆధారాలతో కూలంకషంగాచర్చించి, ప్రణాళిక రూపొందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి తమ జాతికి సంబంధించిన ప్రతి ఒక్కరూ పెద్ద ఎత్తున హాజరై, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు.



# జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారుల అవినీతిపై సమగ్ర విచారణ జరిపించాలి

- ఏఐవైఎఫ్ నేతల డిమాండ్



మన గళం,కర్నూలు వైద్యం : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ అధికారులు అక్రమ వసూళ్లకు పాల్పడుతూ అవినీతి అక్రమాలకి కేరాఫ్ అడ్రస్ గా డిఎం %ఉ% హెచ్ఓ మారిందని అనేక ఆరోపణలు వస్తా ఉన్నాయని కావున దీనిపైన సమగ్ర విచారణ జరిపించాలని అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో డిఆర్ఓ వెంకటేశ్వర్లు కి వినతిపత్రం అందజేశారు. శుక్రవారం ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు నగర కార్యదర్శి బిసన్న లు మాట్లాడుతూ 2019బి2024 సంవత్సరాలకు సంబంధించి ఆడిట్ జరుగుతున్న సందర్భంగా డిఎం%ఉ% హెచ్ ఓ కార్యాలయ సిబ్బంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పీహెచ్ సి), విలేజ్ హెల్త్ క్లినికల్ కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాలు, ఏరియా ఆసుపత్రుల సిబ్బంది నుండి 5000 నుండి 8000 రూపాయలు వసూలు చేస్తున్నారని, ఆరోపణలు వస్తున్నాయని, కొంతమంది అంత అమౌంట్ ఇవ్వలేమని ప్రాధేయ పడుతున్నప్పటికీ వారిపై రాజకీయాలు చేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపణలు వస్తా ఉన్నాయని మిడిల్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ల నుండి సైతం 500 రూపాయలు వసూలు చేస్తున్నారని ఆరోపణలు వస్తా ఉన్నాయ, ఇలాంటి అధికారుల వల్ల ప్రభుత్వం పేద ప్రజలకి ప్రభుత్వ వైద్యం అందని దక్షగా మారుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు , గతంలో కొన్ని ప్రైవేటు హాస్పిటల్స్ లో ఎలాంటి సౌకర్యాలు లేకపోయినా అర్హత కలిగిన డాక్టర్లు లేకపోయినా హాస్పటలకు అనుమతులు ఇచ్చారని ఆరోపణలు వచ్చాయని ఇలాంటి అవినీతి అక్రమాలకు పాల్పడే వైద్యాధికారులు ఉన్నంతవరకు పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందదని కావున జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జరుగుతున్న అవినీతి అక్రమాల పైన సమగ్రంగా విజిలెన్స్ అధికారులతో విచారణ జరిపించి అవినీతి అక్రమాలకు పాల్పడిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకొని , క్రిమినల్ కేసులు నమోదు చేసి మరొకరు ఇలాంటి అవినీతి అక్రమాలకు పాల్పడకుండా చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ గా డిమాండ్ చేస్తున్నామని అలాకానిపక్షంలో ఏఐవైఎఫ్ గా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారుల అవినీతి అక్రమాలపై ప్రత్యక్ష ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర నాయకులు చంటి కాసిం శరత్ కుమార్ పాల్గొన్నారు.

# సంపాదకీయం

రక్తదానం ఆరోగ్యానికి ప్రయోజనకరం

అన్ని దానాల కంటే ముఖ్యమైనది రక్తదానం. చావుతో కొట్టు మిట్టాడుతున్న మనిషిని బతికిస్తుంది రక్తం. ఎ, ఒ, బి, బ్లడ్ గ్రూపులను కనుగొన్న కార్ల్ లేండ్ స్టీనర్ జ్ఞాపకార్థం ఆయన పుట్టిన రోజైన జూన్ 14న “ప్రపంచ రక్త దాతల దినోత్సవము”ను ప్రతి సంవత్సరం ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలలో జరుపు కుంటారు. రక్తదాతలకు ధన్యవాదాలు తెలిపేందుకు, సురక్షితమైన రక్తం యొక్క ఆవశ్యకతను తెలియ జేసేందుకు, రక్తదాతల నుంచి సేకరించిన రక్తాన్ని భద్రపరచే విధానాలను మెరుగు పరచు కునేందుకు 2005లో ఈ కార్యక్రమం ప్రారంభ మయింది. ఈ సందర్భంగా రక్తం అంటే ఏమిటి.. రక్తదానం ఎలా చేయాలి.. ఎవరు రక్తదానానికి అర్హులు.. రక్తాన్ని దానం చేయడం వల్ల ఆరోగ్య ప్రయోజనాలేమిటి అనే విషయాలను తెలుసుకుందాం..రక్త దానం చేయాలంటే చాలామంది ముందుకు రారు. రక్తం తగ్గితే తమ ఆరోగ్యానికి ప్రమాదమని భయపడు తుంటారు. అయితే దీనిపై ప్రతి ఒక్కరికి అవగాహన రావాలి. ఎంత రక్తం బయటికి పోతే అంత స్వచ్ఛమైన రక్తం మళ్లీ తయారవుతోంది. దీంతో మనిషి మరింత ఆరోగ్యంగా ఉంటారని నిపుణులు చెబుతున్నారు.

కారల్ ల్యాండ్ స్టీనర్ అనే వైద్య శాస్త్రవేత్త 1900 సంవత్సరంలో రక్తాన్ని తొలిసారిగా వర్గీకరించాడు. తన పరిశోధనల్లో నాలుగు రక్త వర్గాలను కనుగొన్నాడు. అవి %–ా, దీ,ాదీ, ా% అనే వర్గాలుగా విభజించాడు. ఆ తర్వాత వీటిని మళ్లీ ప్రతి గ్రూపులోనూ నెగిటివ్, పాజిటివ్ గా వర్గీకరణ చేశారు. రక్తాన్ని కృత్రిమంగా తయారు చేయడానికి వీలుకాదు. శరీరంలో అత్యంత కీలకమైన ద్రవరూప కణజాలం రక్తమే. మొత్తం శరీర బరువులో ఎనిమిది శాతం బరువు రక్తానిదే. రక్తాన్ని పరిశీలించా లనుకుంటే పరీక్ష నాళికలో వేసిన కొంత సేపటికే అది మూడు పొరలుగా విడిపోతుంది. ఈ మూడింటిలో ఎక్కువ మందం ఉన్న పొర, ఎండుగడ్డి రంగులో, పారదర్శకంగా పైకి తేలుతూ కనిపిస్తుంది. దీనిని “ప్లాస్మా” అంటారు. దీని దిగువన, అతి తక్కువ మందంతో ఉండే తెల్లటి పొర తెల్లరక్త కణాలు. అట్టడుగున దరిదాపు ప్లాస్మా లేయర్ ఉన్నంత మందంగానూ ఎర్రటిపొర ఎర్రరక్త కణాలుగా గుర్తించవచ్చు. రక్తంలో మొత్తం 4000 విభాగాలున్నా అందులో ముఖ్యమైనవి నాలుగు మాత్రమే. ఇవి ఎముక మజ్జలో ఎప్పటికప్పుడు తయారవు తుంటాయి. అయితే దాతలు ఎవరైనా సరే రక్తాన్ని దానం చేసి, మరొకరి ప్రాణాలను కాపాడొచ్చు. రోగ నివారణ కోసం, ప్రమాదాల సమయంలో, విపత్కర ఆరోగ్య పరిస్థితుల్లో బాధితుల శరీరంలో రక్తం తగినంతగా లేకపోతే మరొకరి నుంచి రక్తాన్ని ఎక్కిస్తుంటారు. ఇలా ఒకరి రక్తం మరొకరికి ఇచ్చే విధానమే రక్తదానం. ఇలా రక్తదానం చేయడం కేవలం సేవ మాత్రమే కాదు, ప్రతి ఒక్కరి బాధ్యత. రక్తాన్ని తీసుకొనే వ్యక్తిని “గ్రహీత” అని, ఇచ్చే వ్యక్తిని “దాత” అని అంటారు. తగినంత ఆరోగ్యంగా ఉంటూ 16 నుంచి 60 సంవత్సరాల వయసు లోపల ఉన్నవారెవరైనా రక్తదాతలు కావొచ్చు.. 45 కేజీల కంటే అధిక శరీర బరువు కలిగిన వారు, రక్తపోటు, నాడీ రేటు, గుండె కొట్టుకునే స్థితి, సాధారణంగా ఉన్నవారు రక్తాన్ని దానం చేయవచ్చు. ఒక వ్యక్తి ప్రతి 3–4 నెలలకు ఒక్కసారి రక్తాన్ని దానం చేయొచ్చు. 18 ఏళ్లు నిండిన వారు జీవిత కాలంలో 168 సార్లు రక్తదానం చేయొచ్చు. ఈ లెక్కన ప్రతి ఒక్కరూ 672 మంది ప్రాణాలు కాపాడొచ్చు. రక్తాన్ని సేకరించిన తర్వాత 35 నుంచి 45 రోజుల పాటు నిల్వ చేస్తారు. ఈ రక్తాన్ని మూడు రూపాల్లో విభజిస్తారు. రెడ్ సెల్స్, ప్లాస్మా, ప్లేట్లెట్స్ అనే ఈ మూడు రకాలని ముగ్గరికి వారి వారి అవసరాలను బట్టి అందిస్తారు. రక్తం అవసరమైనవారికే కాదు. దానిని దానం చేసే దాతలకూ ఆరోగ్యానికి మేలు కలుగుతుంది. రక్తదాతలకు సాటి మనుషుల ప్రాణాలు కాపాడే అవకాశం లభిస్తుంది. ఇది సాటిలేని సంతృప్తిని ఇస్తుంది. రక్తదానం చేసేవారిలో గుండెకు సంబంధించిన రోగాలు వచ్చే ప్రమాదం తగ్గుతుంది. తరచూ రక్తదానం చేయడం వల్ల శరీరంలో ఉత్పత్తయ్యే ఇనుము శాతం పూర్తి నియంత్రణలో ఉండడమే దీనికి కారణం. రక్తదానం క్యాన్సర్ బారిన పడే అవకాశాల్ని దాదాపుగా తగ్గిస్తుంది. రక్తదానం చేసేవారికి తమ శరీరానికి సంబంధించిన అనేక రకాలైన రక్త పరీక్షలను పూర్తిగా, ఉచితంగా చేసుకునే అవకాశం దొరుకుతుంది. దీనివల్ల రక్తదానం చేసేవారు తమకు తాము ఆరోగ్య వంతులుగా ఉండడానికి తగిన జాగ్రత్తలు తీసుకునే సదుపాయం ఉంది. రక్తదానం చేయడం వల్ల శరీరంలోని కేలరీలు ఖర్చు అవుతాయి. దీంతో బరువు పెరిగే ప్రమాదం నుంచి సులభంగా తప్పించుకోవచ్చు. కొవ్వు తగ్గుతుంది. రక్తపోటు నియంత్రణలో ఉండి, శరీరం ఫిట్‌గా ఉంటుంది. ఎర్ర రక్తకణాల్లో చెడు, మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడానికి రక్తదానం చాలా ఉపయోగకరం. శరీరంలో ఇనుము స్థాయిని సమతుల్యం చేస్తుంది. రక్తంలో ఎక్కువగా ఐరన్ ఉంటే గుండెకు హాని చేస్తుంది. కార్డియో వాస్కులర్ వ్యాధులను నివారించేందుకు రక్తదానం ఉపకరిస్తుంది. మహిళల్లో వయస్సు పెరిగిన తర్వాత రుతుస్రావం పూర్తిగా నిలిచి పోయినప్పుడు (మెనోపాజ్ సమయంలో) వారి శరీరంలో నిల్వ ఉండే ఐరన్ స్థాయిని సమతుల్యం చేసుకోవడానికి రక్తదానం చేయడం చాలా మేలు కలిగిస్తుంది.ఏటా మన దేశంలో 4 కోట్ల యూనిట్ల రక్తం అవసరమవుతుంటే, అందుబాటులో ఉన్నది కేవలం 40 లక్షల యూనిట్లు మాత్రమే. మానవ రక్తానికి ఎలాంటి ప్రత్యామ్నాయం లేదు. రక్తదానం చేయడమంటే ఓ ప్రాణాన్ని కాపాడడమే. ప్రతీ రెండు సెకన్లకు దేశంలో ఎక్కడోచోట ఒకరికి రక్తం అవసరమవుతుంది. ప్రతి రోజూ కనీసం 38,000 మంది రక్తదాతల అవసరం ఉంది. అత్యధికంగా కోరుకునే రక్తం “ఒ” గ్రూప్ దేశంలో ఏటా కొత్తగా 10 లక్షల మంది క్యాన్సర్ బాధితులుగా తేలుతున్నారు. కీమోథెరపీ చికిత్స సందర్భంగా తరచూ వారికి రక్తం అవసరం ఉంటుంది. రక్తదాన ప్రక్రియ పావుగంటలో పూర్తవుతుంది. మన శరీరంలో 10 యూనిట్ల రక్తం ఉంటే, సుమారుగా 1 యూనిట్ రక్తాన్ని దానం చేయవచ్చు. దాని వల్ల దాత శరీరానికి ఎలాంటి ఇబ్బంది ఉండదు. ఆరోగ్య వంతుడైన దాత ప్రతీ 56 రోజులకు ఒకసారి ఎర్ర రక్తకణాలను డొనేట్ చేయవచ్చు. ఆరోగ్యవంతుడైన దాత కనీసం 7 రోజుల విరామంతో సంవత్సరానికి 24 సార్లు ప్లేట్‌లెట్స్ దానం చేయవచ్చు. రక్తం కోసం ప్రతిరోజు ఎంతో మంది ఎదురు చూస్తున్నారు. తలసేమియా లాంటి డేంజర్ వ్యాధిగ్రస్తులకైతే ప్రతి 15 రోజుల కోసారి బ్లడ్ ఎక్కించక పోతే బతకడం కష్టం. కనుక ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి, సాటి మనుషులను బతికించుకుందాం.

# వంటనూనె ప్యాకెట్లలో మోసాలను వినియోగదారులు గుర్తించండి

- ఫ్రీడమ్ ఆయిల్ ప్యాకెట్ పై ఒక లీటరు అని ముద్రించి ఉంటారు
- ఫైనెస్ట్ ఆయిల్ ప్యాకెట్ పై 500 మిల్లీగ్రాములు అని ముద్రించి ఉన్నది
- ప్రైస్ గోల్డ్ ఆయిల్ ప్యాకెట్ నందు 400 గ్రాములుగా ముద్రించి ఉన్నది



నంద్యాల జిల్లా ప్రభుత్వ విజిలెన్స్ కమిటీ మెంబర్ ఏఈ నాగరాజ్ గౌడ్ ఆయిల్ ప్యాకెట్లపై అవగాహన కల్పించారు. మనగళండోన్ కొండపేట రేణుక ఎల్లమ్మేశ్వరి దేవస్థానం నందు వినియోగదారుల రక్షణ సంఘం ఆధ్వర్యంలో వినియోగదారులకు వంటనూనె పై మోసాలను చేస్తున్న వ్యాపారస్తుల గురించి ఒక ఆయిల్ ప్యాకెట్ పై ఎంత తేడా ఉన్నది అనే విషయాలపై వినియోగదారులను అవగాహన భావించడం జరిగినది. ఈ సందర్భంగా ఏ నాగరాజు మాట్లాడుతూ ఫ్రీడమ్ ఆయిల్ ప్యాకెట్ పై ఒక లీటరుని ముద్రించడం జరిగినది 910 మిల్లి గ్రాములు ముద్రించిన అక్షరంలను తెలియజేశారు. అదే విధంగా ఇంటెక్స్ అనే ఆయిల్ ప్యాకెట్ పై 500 ఎంఎల్ గా ముద్రించడం జరిగినది ఫ్రీడం ఆయిల్ ప్యాకెట్ ఇంటెక్స్ ఆయిల్ ప్యాకెట్ రెండు ఒకే విధంగా ఉంటాయి. అయితే వినియోగదారులు వాటిపై ముద్రించిన లీటర్లను పరిశీలించకుండా లీటర్కు డబ్బులు పెట్టి అర లీటర్ ఆయిల్ ప్యాకెట్ కు ఒక లీటరు డబ్బులు చెల్లించి వినియోగదారుడు నష్టపోతున్నాడు అదేవిధంగా ప్రైస్ గోల్డ్ ఆయిల్ ప్యాకెట్ ఆఫ్ లీటర్ ప్యాకెట్ పై 400 గ్రాములుగా ముద్రించి ఉన్నారు. దాదాపు 55 గ్రాముల ఆయిల్ తక్కువగా ఉంటుంది కానీ వినియోగదారుడు ఆఫ్ లీటర్ కు డబ్బులు చెల్లించి తీసుకొని పోతున్నాడు ఒకసారి వినియోగదారుడు ఆయిల్ ప్యాకెట్ పై ముద్రించిన ఎంఆర్పి రేటు ఎక్స్పైడేటు ఎన్ని లీటర్లు ఉన్నది అనే విషయాలను చూడకుండానే ఆఫ్ లీటర్ నూనె ఎక్కువ ఒక లీటర్ డబ్బులు చెల్లించి వినియోగదారుడు నష్టపోతున్నాడు. మోర్ మార్కెట్ ఇతరత్రా సూపర్ బజార్లలో ఆయిల్ ప్యాకెట్ల యొక్క రేటు ఎంఎల్ ఇవన్నీ నోటీస్ బోర్డ్ పై రాయాలి అలా రాయకుండా వినియోగదారునికి మోసం చేస్తున్నారు కావున ఆయిల్ తదితర విషయాలపై ఇన్కమ్ టాక్స్ సేల్ టాక్స్ అధికారులు ఏమాత్రం అవగాహన లభించడం లేదు ఫుడ్ సేఫ్టీ అధికారులు నిద్ర వస్తలో ఉన్నారు. ఫుడ్ విజిలెన్స్ కమిటీలు కూడా నామమాత్రంగా పర్యటించడం వలన వినియోగదారుడు కాలం చెల్లిన ఆహార పదార్థాలు నాణ్యతలేని వంట నూనెలు తదితరులు తదితర వస్తువులు తిని అనారోగ్యానికి గురవుతూ చివరికి మరణానికి కూడా దారితీస్తున్నారు. వెంటనే నంద్యాల జిల్లా కలెక్టర్ సంబంధిత మార్కెట్లపై అధికారులు వచ్చే దాడులు చేయించి వినియోగదారులకు న్యాయం చేయిస్తారని ఈ సందర్భంగా నంద్యాల జిల్లా ప్రభుత్వ విజిలెన్స్ కమిటీ మెంబర్ ఏఈ నాగరాజు గౌడ్ జిల్లా కలెక్టర్ గారిని కోరారు ఈ కార్యక్రమంలో వినియోగదారుల సంఘాల నాయకులు మనోహర్ వెంకటేశ్వర్లు కోటకొండ చిన్న మద్దయ్య స్వామి తదితరులు పాల్గొన్నారు.

# అంకాళమ్మ వారికి విశేష పూజలు





మనగళం శ్రీశైలం : లోకకల్యాణం కోసం శ్రీశైలక్షేత్ర గ్రామదేవత అయిన శ్రీ అంకాళమ్మవారికి ఈ రోజు (13.06.2025) ఉదయం అభిషేకం, విశేష పూజలను నిర్వహించడం జరిగింది. ప్రతీ శుక్రవారం రోజున శ్రీఅంకాళమ్మవారికి దేవస్థానం సేవగా (సర్కారి సేవగా) ఈ విశేషపూజ జరిపించబడుతో ఇందులో భాగంగా శ్రీఅంకాళమ్మవారికి అభిషేకం, విశేషఅర్చనలు, పుష్పాలంకరణ, కుంకుమార్చనలు జరిపించబడ్డాయి. కాగా శ్రీశైల క్షేత్రానికి గ్రామదేవతగా చెప్పబడుతున్న అంకాళమ్మ ఆలయం, ప్రధాన ఆలయానికి ఎదురుగాగల రహదారికి చివరలో కుడివైపున ఉత్తరముఖంగా ఉంది. ప్రకృతి శక్తుల యొక్క కళలే గ్రామ దేవతలని దేవీభాగవతంలో చెప్పబడింది. కాగా ఈ ప్రకృతి అంతా ఆదిపరాశక్తి స్వరూపమేనని మన ఆర్షవాఙ్మయం చెబుతోంది. చతుర్భుజాలను కలిగిన ఈ దేవి నాలుగు చేతులలో కుడివైపున క్రింది నుండి పైకి వరుసగా కత్తి, సర్పంలో చుట్టబడిన డమరుకం ఉండగా, ఎడమవైపున పానపాత్ర, త్రిశూలం ఉన్నాయి. కిరీట మకుటం గల ఈ దేవి వస్త్రాలంకురాలై కర్ణాభరణాలను, కంఠాభరణాలను కలిగి ఉంటుంది. కాగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజ జరిపించబడింది. ఆ తరువాత లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. అనంతరం పంచామృతాభిషేకం, హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, పుష్పోదకం, విశేషఅభిషేకం అర్చనలు నిర్వహించబడ్డాయి.

# సాంస్కృతిక కార్యక్రమాలు

మనగళం శ్రీశైలం : దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈ రోజు (12.06.2025) శ్రీ యస్. కుమార్ మరియు వారి బృందం, శ్రీశైలం వారిచే సంప్రదాయ నృత్య కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్య కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో మహాగణపతిం, శివపాదమంజీరనాదం, శివశివ శంకర, శివస్తుతి, దేవీస్తుతి, తదితర గీతాలకు శరణ్య, కవిత, రజిత, శ్రావణి తదితరులు నృత్యప్రదర్శన చేయడం జరుగుతోంది. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా %వ% నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.



# గుమ్మకొండ గ్రామంలో రైతులకు సబ్సిడీ కింద వేరుశెనగ బుడ్డలు పంపిణీ



మన గళం డోన్ మండల పరిధిలోని గుమ్మకొండ గ్రామంన కు ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ సర్పంచ్ దశరథ రామ్ రెడ్డి, ఉప సర్పంచ్ నాగేష్ ఆధ్వర్యంలో ఈరోజు శుక్రవారం70 మంది రైతులకు210 సంచుల బుడ్డలుసబ్సిడీ క్రింద రావడం జరిగింది అని టిడిపి నాయకులు తెలిపారు. ఈ సబ్సిడీ బుడ్డలను టిడిపి నాయకులు కలిసి రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఊయల సేవ



మనగళం శ్రీశైలం : లోకకల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (13.06.2025) సాయంత్రం శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయల సేవను నిర్వహించనున్నది. ప్రతి శుక్రవారం రోజు మరియు పౌర్ణమి, మూలానక్షత్రం రోజులలో ఈ ఊయలసేవ జరిపించబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడుతుంది. అనంతరం ఊయలలో వేంచేబు చేయించిన శ్రీస్వామిఅమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడశోపచార పూజ జరిపించబడుతుంది. తరువాత చివరగా ఊయలసేవ నిర్వహించబడుతుంది. ఊయల సేవను పురస్కరించుకుని శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషంగా పుష్పాలంకరణ, పుష్పార్చనలు జరిపించబడుతాయి.. పుష్పాలంకరణకు గాను పలుపుష్పాలు వినియోగించడం జరుగుతుంది.

## ఒలంపిక్ రన్ ను విజయవంతం చేయండి.

**– ఒలింపిక్ సంఘం చైర్మన్ కె యి ప్రభాకర్ పిలుపు**



మన గళం,కర్నూలు స్పోర్ట్స్ : జిల్లా ఒలంపిక్ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 15వ తేదీ నుండి 21వ తేదీ వరకు జరిగే అంతర్ పాఠశాలల క్రీడా పోటీలను విజయవంతం చేయాలని మాజీ మంత్రివర్యులు కేఈ ప్రభాకర్ పిలుపునిచ్చారు ఈ సందర్భంగా శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ ఎదురుగా ఉన్న కేఈ ప్లాజా లో కఒలింపిక్ కమిటీ , క్రీడా సంఘాల సమావేశంలో జరిగింది కె యి ప్రభాకర్ ఒలింపిక్ పరుగు విజయవంతం గా నిర్వహిచేందుకు నిర్వహణ ఏర్పాట్ల పై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా ఒలంపిక్ పరుగును కర్నూల్ నగర వీధుల్లో వైభవంగా ప్రతి ఏడాది నిర్వహిస్తున్నామని అదే తరహాలోనే ఈనెల 23వ తేదీన జరిగే ఒలంపిక్ పరుగులో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని తెలియజేశారు. పోటీల నిర్వహణకు కావలసిన అన్ని ఏర్పాట్లను అదేవిధంగా పరుగును విజయవంతంగా చేసేందుకు క్రీడా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాట్లు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా ఒలంపిక్ సంఘం అధ్యక్షులు కె యి జగదీష్ కుమార్, కార్యదర్శి జి శ్రీనివాసులు, జిల్లా ఒలింపిక్ సీఈఓ పి విజయ్ కుమార్, హ్యాండ్ బాల్ సంఘం కార్యదర్శి రుద్రా రెడ్డి, కరాటే సంఘం కార్యదర్శి ఆరిఫ్, టైక్వాండో అసోసియేషన్ ఇంచార్జ్ సతీష్ కుమార్, రాష్ట్ర యోగా సంఘం కార్యదర్శి అవినాష్ శెట్టి, శివకుమార్ వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు.

## యువత ఉద్యోగావకాశాలను అందిపుచ్చుకోవాలి

**– జిల్లా ఉపాధి కల్పనాధికారి పి.సోమ శివా రెడ్డి**




మన గళం,కర్నూలు సిటి : జిల్లా ఉపాధి కల్పనా శాఖ, జిల్లా యువజన సంక్షేమ శాఖ మరియు ఆధ్వర్యంలో ప్రభుత్వ ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ (ఐటిఐ), డోన్ నందుఉపాధి అవకాశాలు, వ్యక్తిత్వ వికాసం మరియు యోగాంధ్ర పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా జిల్లా ఉపాధి కల్పనాధికారి పి.సోమ శివా రెడ్డి మాట్లాడుతూ (ఐటిఐ) శిక్షణ పూర్తి చేసిన వారికీ ప్రభుత్వ రంగం తో పాటు ప్రైవేట్ రంగాల్లో కూడా పుష్కలమైన ఉద్యోగావకాశాలు ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రైవేట్ ఉద్యోగాలని చిన్న చూపు చూడకూడదని వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అందులో చేరి అనుభవం పెంచుకోవాలని, తద్వారా భవిష్యత్తులు మరిన్ని ఉద్యోగ అవకాశాలు వస్తాయని, ఉద్యోగం చేస్తూ కూడా దూర విద్యా విధానం ద్వారా ఉన్నత విద్యను అభ్యసించవచ్చునని, స్వయంగా చిన్న పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవాలనుకున్న వారికీ బ్యాంకు అధికారులతో మాట్లాడి లోన్ సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. యోగ మానసిక ఆరోగ్యాన్ని పెంపోందిస్తుందని ప్రతి రోజు విద్యార్థులు యోగ చేయడం అలవాటు చేసుకోవాలని తెలిపారు, కళాశాల ప్రధానాచార్యులు మరియు ఇతర అధ్యాపకులు యోగాంధ్ర 2025 లో రిజిస్ట్రేషన్ ప్రక్రియను విద్యార్థులకు వివరించి, విద్యార్థులందరూ జూన్ 21 వ తేదీన జరిగే అంతర్జాతీయ యోగ దినోత్సవం లో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెట్కూరు సీఈఓ డా!! వేణుగోపాల్, కళాశాల ప్రిన్సిపాల్ ప్రసాద రెడ్డి, సెట్కూరు పర్యవేక్షకులు శ్రీ శ్యాం బాబు, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు







మన గళం,కర్నూలు క్రైం : కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు కర్నూ లు పట్టణ ప్రజలకు తెలపడం ఏమనగా కర్నూలు పట్టణంలో ట్రాఫిక్ సిగ్నల్స్ కలిగిన కూడలి లో రెడ్ లైట్ వయోలేషన్ డిటెక్షన్ సిస్టం అమల్లో ఉన్నందున ప్రజలు ట్రాఫిక్ రూల్స్ అతిక్రమించి ట్రాఫిక్ సిగ్నల్స్ జంప్ చేయరాదని ట్రాఫిక్ సి.ఐ. మన్సూరుద్దిన్ తెలిపారు. వాహనం ముందుకు వెళ్లినా, వ్యతిరేక దిశలో వాహనంలో నడిపిన ఎడల సదరు వాహనమునకు ఆర్.ఎల్.వి.డి. కెమెరా ద్వారా ఆటోమేటిక్ గా చలానా వేయబడుతుందన్నారు. వాహనదారుడు పదేపదే ట్రాఫిక్ సిగ్నల్స్ నిబంధనలు అతిక్రమించిన యెడల సదరు వాహనమునకు నిబంధనలు అతిక్రమించిన ప్రతిసారి చలానా ఫైను రెట్టింపు అవుతుందన్నారు. వాహనం పైన ఉన్న చలానాలు సకాలంలో చెల్లించని యెడల వాహనము సీజ్ చేయబడతాయన్నారు. కావున ప్రజలు విషయం గమనించి ట్రాఫిక్ రూల్స్ అతిక్రమించకుండా ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ ట్రాఫిక్ సిగ్నల్స్ మేరకు వాహనం నడిపి ప్రమాదాల నివారణకు సహకరించగలరని కర్నూలు ట్రాఫిక్ సిఐ ఎస్ మన్సూర్రుద్దీన్ చెప్పారు.

# యువత చెడు వ్యసనాలకు ఆకర్షితులు కారాదు




**–సెట్కూరు సీఈఓ డా. కె.వేణుగోపాల్**

మన గళం,ఓర్వకల్లు : జిల్లా యువజన సంక్షేమ శాఖ మరియు జిల్లా ఉపాధి కల్పనా శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాల, కొమ్మెమర్రి, డ్.హుస్సేనాపురం, నంద్యాల జిల్లా నందు డ్రగ్స్ దుర్వినియోగం మరియు యోగాంధ్ర పై అవగాహనా కార్యక్రమం నిర్వహించడమైనది. ఈ సందర్భంగా సెట్కూరు సీఈఓ డా!! వేణుగోపాల్ గారు మాట్లాడుతూ కౌమార దశలో విద్యార్థులు చెడు వ్యసనాల వైపు ఆకర్షితులు అయ్యే ప్రమాదం ఉందని కావున యువత మంచి ఆరోగ్య అలవాట్లను కలిగి ఉండాలని. డ్రగ్స్ వ్యాపారులు, విద్యార్థులు అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని వారిని డ్రగ్స్ వాహకులుగా వాడుకునే ప్రమాదం ఉందని, అటువంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని, తాత్కాలిక ఆనందం కొరకు సరదాగా ప్రారంభించిన చెడు అలవాట్లే దుర్వ్యసనాలుగా మారుతాయి, వీటివల్ల ఆరోగ్యం దెబ్బ తినడం తో పాటు కుటుంబ సభ్యులతో పాటు సమాజంలో అనుబంధాలు తగ్గిపోయి, ఆర్థిక ఇబ్బందులు ఎదురు కొంటారని, జ్ఞాపక శక్తీ తగ్గి చదువు పట్ల అనాసక్తి కలుగుతుందని, ఉద్వేగాలు నియంత్రణలో ఉండవని కావున ప్రతి ఒక్కరు ఎదో ఒక క్రీడ ను హాబీగా అలవర్చుకుని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని కోరారు. యోగ మానసిక ఆరోగ్యాన్ని పెంపోందిస్తుందని ప్రతి రోజు విద్యార్థులు యోగ చేయడం అలవాటు చేసుకోవాలని తెలిపారు, కళాశాల ప్రధానాచార్యులు మరియు ఇతర అధ్యాపకులు యోగాంధ్ర 2025 లో రిజిస్ట్రేషన్ ప్రక్రియను విద్యార్థులకు వివరించి, విద్యార్థులందరూ జూన్ 21 వ తేదీన జరిగే అంతర్జాతీయ యోగ దినోత్సవం లో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పనాధికారి శ్రీ పి.సోమ శివా రెడ్డి, కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ మురళి కృష్ణ, సెట్కూరు పర్యవేక్షకులు శ్రీ శ్యాం బాబు, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# కూటమి ఏడాది పాలన కానుకగా తల్లికి వందనం.



మనగళండోన్ కూటమి ఏడాది పాలన అయిన సందర్భంగా ఈ రోజు తల్లులకు కానుక గా తల్లికి వందనం ఇవ్వడం జరిగిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి గారు అన్నారు. 67 లక్షల మందికి తల్లికి వందనం పథకం నిధులు తల్లుల ఖాతాల్లో జమ అయ్యాయని, ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికీ తల్లికి వందనం ఇస్తామన్న మేనిఫెస్టో హామీ మేరకు పథకం అమలు చేశామన్నారు. 67,27,164 మంది విద్యార్థులకు పథకం వర్తింపు, తల్లికి వందనం పథకం కింద తల్లుల ఖాతాల్లో రూ. 8745 కోట్లు జమ చేశామన్నారు, 1వ తరగతిలో అడ్మిషన్ పొందే పిల్లలు, ఇంటర్ ఫస్ట్ ఇయర్ లో చేరే విద్యార్థులకు కూడా తల్లికి వందనం అమలు చేశామని అన్నారు. సూపర్ సిక్స్ హామీల్లో ఇప్పటికే పింఛన్ల పెంపు, అన్నా క్యాంటీన్, మెగా డీఎస్సీ, దీపం-2 పథకాలు అమలు చేసింది కూటమి ప్రభుత్వం అని అన్నారు. అహ్మదాబాద్ - లండన్ ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం అత్యంత దురదృష్టకరమని, ఈ దుర్ఘటన పై సంతాపం ప్రకటిస్తూ, మృతుల కుటుంబాలకు సానుభూతి తెలియజేస్తున్నానని అన్నారు. క్షతగాత్రులు వీలైనంత త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నానని అన్నారు.

## విమాన ప్రమాదంలో మృతి చెందిన వారికి. శ్రద్ధాంజలి ఘటించిన కార్మిక ప్రజా సంఘాల నాయకులు



మనగలం :సున్నిపెంట : శ్రీశైలం ప్రాజెక్టు కాలనీలో స్థానిక అంబేద్కర్ సెంటర్ నందు విమాన ప్రమాదంలో మృతి చెందిన వారి చిత్రపటానికి పూలమాల లేసి నివాళులర్పించడం జరిగింది. %ఖజ×% జిల్లా అధ్యక్షులు వై ఆశీర్వాదం. డాక్టర్ వేణుగోపాల్ జంకె రామసుబ్బారెడ్డి గిల్లి వెంకటేశ్వర్లు వారు మాట్లాడుతూ మృతుల కుటుంబానికి సంతాపం అని తెలియజేస్తూ అనంతరం ఎయిర్ ఇండియా ప్రమాద ఘటనలో విద్యార్థులు మృతి అహ్మదాబాద్‌లోని బే.జే మెడికల్ కాలేజ్ హాస్టల్ మెస్‌పై విమానం కూలడంతో మెడికల్ విద్యార్థులు మృతి చెందినట్లు తెలుస్తోంది. అహ్మదాబాద్ నుండి లండన్ కి వెళ్తున్న ఫ్లైట్ %దీజీ% మెడికల్ కాలేజ్ హాస్టల్ పైన కుప్పకూలడంతో భోజనం చేస్తున్న 20 మంది విద్యార్థులు అక్కడికక్కడే మృలితి చెందారు అహ్మదాబాద్ ఎయిర్ పోర్ట్ నిర్వహణ బాధ్యత ఆదని గ్రూప్ నిర్వహిస్తుంది. ఫ్లైట్ లో ఒక మాజీ ముఖ్యమంత్రి ఉన్నారు విదేశీయులు, భారతీయులు, పసివాళ్ళతో సిబ్బందితో కలిపి 230 ఉన్నారు మరి ఫ్లైట్ ఎలా పనిచేస్తుంది చెక్ చేయకుండానే పంపారా?. మృతి చెందిన కుటుంబాలకు సంతాపాన్ని తెలియజేసి నివాళు లర్పించారు. వారి కుటుంబాలకు సగాఢ సానుభూతిని తెలియజేసి కేంద్ర ప్రభుత్వం మృతి చెందిన కుటుంబాలను శతఘ్రూత్రులను ఆదుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారుఈ సంతాప సభలో. వీఆర్వో నాగచంద్రుడు శ్రీను. పారిశుధ్య కార్మిక నాయకుడు పాపయ్య. మహిళలు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు

## కోడుమూరు మండలంలోని వర్కూరు నందు సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన మహాసభ






మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు మండలంలో ఈరోజు భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఆధ్వర్యంలో వర్కురు గ్రామ శాఖ మహాసభను సీపీఐ వర్కురు శాఖ సీనియర్ నాయకులు రాముడు అధ్యక్షత నిర్వహించడం జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి.కృష్ణ పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు సిపిఐ అన్ని విధాలుగా అండదండగా ఉంటుందని అంతేకాకుండా ఎటువంటి సమస్య వచ్చిన మాకు తెలియజేయమని మేము దానికి తగిన పరిష్కారం ఏర్పాటు చేస్తామని వారి ఈ సందర్భంగా తెలియజేశారు ఇందులో భాగంగా వర్కురు గ్రామ శాఖ నూతన కమిటీ ఎన్నిక కార్యక్రమం కూడా చేపట్టారు ఈ వర్కూరు శాఖ కార్యదర్శి మునిస్వామి మరియు శాఖ సహాయ కార్యదర్శి గా గోవిందు 7 మంది సమితి సభ్యులతో ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు ఈ మహాసభ లో పాల్గొన్న వారు సీపీఐ మండల కార్యదర్శి బి.రాజు ఏఐటీయూసీ తాలుకా కార్యదర్శి రాముడు ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి బి.రంగస్వామి స్థానిక ప్రజలు పాల్గొన్నారుం

# కొత్త చరిత్ర సృష్టించిన కమిన్స్!



మన గళం లార్డ్స్‌లో జరుగుతున్న వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 138 పరుగులకే ఆలౌట్ అయింది. ఆస్ట్రేలియా కెప్టెన్ పాట్ కమ్మిన్స్ అద్భుత బౌలింగ్‌తో 6 వికెట్లు తీసి కొత్త చరిత్ర సృష్టించాడు. 148 ఏళ్ల టెస్ట్ చరిత్రలో లార్డ్స్‌లో ఒకే ఇన్నింగ్స్‌లో 6 వికెట్లు తీసిన తొలి విదేశీ కెప్టెన్‌గా కమ్మిన్స్ నిలిచాడు. లార్డ్స్‌లో జరుగుతున్న వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో కేవలం 138 పరుగులకే ఆలౌట్ అయింది. ఆస్ట్రేలియన్ కెప్టెన్ పాట్ కమిన్స్ దెబ్బకు సౌతాఫ్రికా బ్యాటర్లు విలవిల్లాడిపోయారు. కమిన్స్ ఏకంగా 6 వికెట్లు పడగొట్టి కొత్త చరిత్ర లిఖించాడు. 148 ఏళ్ల టెస్ట్ క్రికెట్ చరిత్రలో మరెవరూ సాధించలేని రికార్డును కమిన్స్ నెలకొల్పాడు. మొదటి రోజు వియాన్ ముల్డర్ వికెట్ తీసిన పాట్ కమిన్స్, రెండవ రోజు మొదటి సెషన్‌లో దక్షిణాఫ్రికా కెప్టెన్ టెంబా బావుమా వికెట్ తీయడం ద్వారా తన వికెట్ల పంట పండించాడు. రెండవ సెషన్‌లో కమిన్స్ ఒకే ఓవర్‌లో కైల్ వెర్రెన్, మార్కో జాన్సెన్‌లను పెవిలియన్‌కు పంపాడు. ఆ తర్వాత 45 పరుగులు చేసిన వియాన్ ముల్డర్‌ను అవుట్ చేసి 5 వికెట్ల హాల్ సాధించాడు. ఇది అతని కెరీర్‌లో ఒక ఇన్నింగ్స్‌లో 5 వికెట్లు తీయడం 14వ సారి. చివరికి కమిన్స్ ఇన్నింగ్స్ చివరి వికెట్ తీయడం ద్వారా మరో చరిత్ర సృష్టించాడు. కమిన్స్ తన ఆరో వికెట్‌గా చివర్లో కగిసో రబాడను అవుట్ చేశాడు. దీనితో అతను 68 టెస్ట్ మ్యాచ్‌లలో 126 ఇన్నింగ్స్‌లలో 300 వికెట్లు పూర్తి చేసుకున్నాడు. కమ్మిన్స్ తొలి ఇన్నింగ్స్‌లో 18.1 ఓవర్లు బౌలింగ్ చేసి, కేవలం 28 పరుగులకు 6 వికెట్లు పడగొట్టాడు. 148 సంవత్సరాల టెస్ట్ క్రికెట్ చరిత్రలో ముఖ్యంగా లార్డ్స్‌లో ఒకే ఇన్నింగ్స్‌లో 6 వికెట్లు తీసిన తొలి విదేశీ కెప్టెన్‌గా నిలిచాడు. గతంలో లార్డ్స్‌లో విదేశీ కెప్టెన్ చేసిన అత్యుత్తమ ప్రదర్శన రికార్డు న్యూజిలాండ్ స్పిన్నర్ డేనియల్ వెట్టోరి పేరిట ఉండేది. అతను 69 పరుగులకు 5 వికెట్లు పడగొట్టాడు. ఇది మాత్రమే కాదు, లార్డ్స్‌లో ఏ కెప్టెన్ చేసిన అత్యుత్తమ ప్రదర్శన రికార్డు కూడా ఇది. వెట్టోరి ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్ బాబ్ విల్లీస్ రికార్డును బద్దలు కొట్టాడు. 1992లో భారత్‌పై జరిగిన ఇన్నింగ్స్‌లో విల్లీస్ 101 పరుగులకు 6 వికెట్లు పడగొట్టాడు

# న్యూజిలాండ్‌తో టీమిండియా సిరీస్..

మన గళం 2026 టీ20 ప్రపంచ కప్ కోసం ఇప్పటికే ప్రణాళికలు మొదలయ్యాయి. ఎందుకంటే ఈ టోర్నమెంట్ కు కేవలం ఏడు నెలల సమయం మాత్రమే మిగిలి ఉంది. దీంతో వరుసగా రెండో సారి పొట్టి ప్రపంచకప్ ను గెల్చుకోవడమే లక్ష్యంగా టీమిండియా ప్రణాళికలు రచిస్తోంది. ఐసీసీ టి20 ప్రపంచ కప్ వచ్చే ఏడాది ఫిబ్రవరి, మార్చి నెలల్లో జరుగుతుంది. ఈ టోర్నమెంట్ కు భారతదేశంతో పాటు శ్రీలంక దేశాలు ఆతిథ్యం ఇస్తున్నాయి. కాబట్టి భారత జట్టు వరుసగా రెండవ టైటిల్ గెల్చుకునేందుకు అవకాశాలు మెండుగా ఉన్నాయని క్రికెట్ అభిమానులు భావిస్తున్నారు. 2024లో వెస్టిండీస్, అమెరికాలో జరిగిన టీ20 ప్రపంచ కప్ ను టీమిండియా గెల్చుకుంది. ఇప్పుడు 2026 టి20 ప్రపంచ కప్ లోనూ అలాగే విజయకేతనం ఎగరవేయాలని భారత జట్టు భావిస్తోంది. ఈ మెగా క్రికెట్ టోర్నమెంట్ కోసం టీమిండియా ప్రత్యేక ప్రణాళికలు రచిస్తోంది. టీ20 ప్రపంచ కప్ కు ముందు టీం ఇండియా వైట్ బాల్ సిరీస్ ఆడనుంది. ఇందుకోసం న్యూజిలాండ్ జట్టు భారత పర్యటనకు రానుంది. ఈ సిరీస్ జనవరి 11 నుంచి జనవరి 30 మధ్య జరుగుతుంది. టూర్ లో భాగంగా ఇరు జట్ల మధ్య మూడు వన్డేలు, ఐదు టీ20 మ్యాచ్ ల జరగనున్నాయి. టీ20 ప్రపంచ కప్ నకు ముందు ఈ సిరీస్ చాలా ప్రయోజనకరంగా ఉంటుందని టీమిండియా భావిస్తోంది. టీ20 ప్రపంచ కప్ 2026 ఫిబ్రవరి 8, 2026 నుంచి మార్చి 8, 2026 వరకు జరుగుతుంది. ఈ టోర్నమెంట్‌లో మొత్తం 20 జట్లు పాల్గొంటాయి. ఈ టోర్నమెంట్‌కు ముందు పటిష్టమైన న్యూజిలాండ్ జట్టుతో ఆడడం భారత జట్టుకు లాభిస్తుంది. ఈ సిరీస్ తర్వాత భారత జట్టు ఆటగాళ్ళు నేరుగా టీ20 ప్రపంచ కప్ లోకి ఆడనున్నారు. ప్రస్తుతం, భారత టీ20 జట్టుకు



సూర్యకుమార్ యాదవ్ నాయకత్వం వహిస్తున్నారు. సూర్యకుమార్ యాదవ్ ఖూా 2025 టోర్నమెంట్‌లో అద్భుతంగా రాణించాడు. కాబట్టి అతని నాయకత్వంలో వరుసగా రెండవసారి టైటిల్ గెలుచుకునే అవకాశం ఉంటుంది. మొదటిసారి, 20 జట్లు ఈ టోర్నమెంట్‌లో పాల్గొంటాయి. మొత్తం 55 మ్యాచ్‌లు జరిగే అవకాశం ఉంది. ఈసారి టీ20 ప్రపంచకప్ పోరు మరింత రసవత్తరంగా సాగనుందని తెలుస్తోంది. ఖూా 2025 టోర్నమెంట్‌లో చాలా మంది యువ ఆటగాళ్లు మంచి ప్రదర్శన ఇచ్చారు. ఇందులో చాలా మందికి టీ20 ప్రపంచ కప్ 2026 టోర్నమెంట్‌లో అవకాశం లభించవచ్చు.

# కుప్పకూలిన సౌతాఫ్రికా!

మన గళం లార్డ్స్ వేదికగా జరుగుతున్న ఔజ ఫైనల్‌లో దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 138 పరుగులకే ఆలౌట్ అయింది. ఆస్ట్రేలియా 212 పరుగులు చేసింది. ప్యాట్ కమిన్స్ 6 వికెట్లు తీసుకున్నాడు. దక్షిణాఫ్రికా బౌలర్లలో రబాడా 5 వికెట్లు తీశాడు. ప్రస్తుతం ఆస్ట్రేలియాకు 74 పరుగుల ఆధిక్యం ఉంది. ఇంగ్లండ్‌లోని క్రికెట్ మక్కాగా పిలిచే లార్డ్స్ వేదికగా జరుగుతున్న వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో సౌతాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో కుప్పకూలింది. బుధవారం మొదలైన ఫైనల్‌లో టాస్ గెలిచిన సౌతాఫ్రికా కెప్టెన్ టెంబ బవుమా తొలుత బౌలింగ్ ఎంచుకున్నాడు. ఆస్ట్రేలియాను ఫస్ట్ ఇన్నింగ్స్ బ్యాటింగ్‌కు ఆహ్వానించి.. వాళ్లను కేవలం 212 పరుగులకే ఆలౌట్ చేసిన సౌతాఫ్రికా మంచి స్టార్ట్ అందుకుందని అంతా అనుకున్నారు. ప్రొటీస్ బౌలర్ కగిసో రబడా ఐదు వికెట్ల హాల్‌తో చెలరేగాడు. కానీ, బౌలర్ల కష్టానికి సౌతాఫ్రికా బ్యాటర్లు సరైన ఫలితం ఇవ్వలేకపోయారు. తొలి ఇన్నింగ్స్‌లో కేవలం 138 పరుగులకే ఆలౌట్ అయ్యారు. ఆసీస్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ ఏకంగా 6 వికెట్లతో రెచ్చిపోయాడు. మిచెల్ స్టార్క్ 2, జోస్ హెజల్‌వుడ్ ఒక వికెట్ తీసుకున్నారు. ఇక సౌతాఫ్రికా బ్యాటర్లలో డేవిడ్ బెడింగ్‌హామ్ 111 బంతుల్లో 6 ఫోర్లతో 45 పరుగులు, కెప్టెన్ బవుమా 84 బంతుల్లో 4 ఫోర్లతో 36 పరుగులతో రాణించారు. వీళ్లిద్దరు మినహా మరే బ్యాటర్ కూడా ఆసీస్ బౌలర్ల ధాటికి





ఎదురొడ్డి నిల్చోలేకపోయారు. ఆట రెండో రోజు రెండో సెషన్‌లోనే రెండు జట్ల తొలి ఇన్నింగ్స్‌లు ముగిశాయి. ప్రస్తుతం ఆస్ట్రేలియాకు 74 పరుగుల లీడ్ దక్కింది. మరి రెండో ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా మంచి బ్యాటింగ్ చేస్తే.. మ్యాచ్ వారి వైపే వెళ్లే అవకాశం ఉంది. దీంతో ఇక ఆస్ట్రేలియాకు రెండో డబ్ల్యూటీసీ టైటిల్ ఖాయం అని క్రికెట్ నిపుణులు అంటున్నారు. అలా కాకుండా సౌతాఫ్రికా బౌలర్లు రెచ్చిపోయి.. ఆస్ట్రేలియాను అతి తక్కువ స్కోర్‌కు ఆలౌట్ చేస్తే వారికి గెలిచే అవకాశం ఉంది. దాదాపు మూడో రోజు లేదా నాలుగో రోజు లంచ్ బ్రేక్ సమయానికి విజేత ఎవరో తేలే అవకాశం ఉంది.

# క్రిస్ గేల్ రికార్డు బద్దలుకొట్టిన కివీస్ ఓపెనర్

మన గళం అమెరికాలో జరుగుతున్న మేజర్ క్రికెట్ లీగ్-2025లో న్యూజిలాండ్ ఓపెనర్ ఫిన్ ఆలెన్ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. లీగ్‌లో సాన్ ఫ్రాన్సిస్కో యూనికార్న్ జట్టుకు ప్రాతినిథ్యం వహిస్తున్న ఆలెన్ శుక్రవారం వాషింగ్టన్ ఫ్రీడమ్‌తో జరిగిన మ్యాచ్‌లో 296 స్ట్రైక్ రేటుతో కేవలం 51 బంతుల్లో 151 పరుగులు చేశాడు. ఇందులో ఐదు ఫోర్లుతో పాటు.. ఏకంగా 19 సిక్సులు బాదాడు. ఈ క్రమంలో అతడు పలు రికార్డులను బద్దలు కొట్టాడు. కేవలం 49 బంతుల్లోనే 150 పరుగుల స్కోర్ దాటి.. టి-20 క్రికెట్‌లో అత్యంత వేగంగా 150 పరుగుల స్కోర్ దాటిన క్రికెటర్‌గా రికార్డు సాధించాడు. 34 బంతుల్లోనే ఆలెన్ బాదిన శతకం టోర్నమెంట్ చరిత్రలోనే అత్యంత వేగంవంతమైన సెంచరీ కావడం విశేషం. ఈ క్రమంలో అత్యంత వేగంగా సెంచరీ సాధించిన కివీ క్రికెటర్‌గా కూడా ఫిన్ అలెన్ నిలిచాడు. ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే.. కొన్ని నెలల క్రితం ఐపిఎల్ వేలంలో ఫిన్ ఆలెన్‌ని కూడా రూ.2కోట్ల బేస్ ధరకి వేలం వేశారు. కానీ, అతన్ని కొనుగోలు చేసేందుకు ఏ ఫ్రాంచైజీ ముందుకు రాలేదు. ఇప్పుడు అతని మేజర్ క్రికెట్ లీగ్‌లో సంచలనం సృష్టించాడు. అంతేకాక, ఇక టి-20 ఇన్నింగ్స్‌లో 19 సిక్సులు కొట్టి ఆలెన్ క్రిస్‌గేట్ రికార్డును బద్దలు కొట్టాడు. బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్‌లో గేల్ ఓ మ్యాచ్‌లో 18 సిక్సులు కొట్టాడు. ఇక మ్యాచ్ విషయానికొస్తే.. ఆలెన్ వీరోచిత ఇన్నింగ్స్‌తో యూనికార్న్ జట్టు 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 269 పరుగులు చేసింది. లీగ్ చరిత్రలో ఇదే అత్యధిక స్కోర్ కావడం విశేషం.



భారీ లక్ష్య చేధనతో బరిలోకి దిగిన వాషింగ్టన్ ఫ్రీడమ్ 13.1 ఓవర్లలో 146 పరుగలకే ఆలౌట్ అయింది. దీంతో యూనికార్న్ 123 పరుగుల తేడాతో విజయం సాధించింది. లీగ్ చరిత్రలో ఇంత భారీ తేడాతో విజయం సాధించడం ఇదే తొలిసారి.

# సంచలన నిర్ణయంతో ముంబై ఇండియన్స్‌కు షాకిచ్చిన రషీద్ ఖాన్



మన గళం ఈ ఏడాది ఐపీఎల్‌లో రషీద్ ఖాన్ గుజరాత్ టైటాన్స్ జట్టులో కనిపించాడు. మొత్తం15 మ్యాచ్‌ల్లోనూ ఆడాడు. కానీ ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాడు. ఇప్పుడు పేలవమైన ఫామ్ కారణంగా సంచలన నిర్ణయం తీసుకున్నాడీ మిస్టరీ స్పిన్నర్. ఈ నిర్ణయంతో క్రికెట్ ఫ్యాన్స్ షాక్ అవుతున్నారు.టీ20 క్రికెట్‌లో గొప్ప బౌలర్లలో ఒకరైన ఆఫ్ఘనిస్తాన్‌కు చెందిన రషీద్ ఖాన్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. ఈ ఏడాది ఐపీఎల్‌లో గుజరాత్ టైటాన్స్ తరఫున ఆడిన రషీద్ ఖాన్ చాలా పేలవమైన ఆట తీరును ప్రదర్శించాడు. ముఖ్యంగా, ఐపీఎల్ చరిత్రలో ఒక సీజన్‌లో సగటున 9 కంటే ఎక్కువ పరుగులు ఇవ్వడం ఇదే తొలిసారి. అంతేకాకుండా, ఈసారి అతని బౌలింగ్ లో 33 సిక్సర్లు కూడా నమోదయ్యాయి. దీని ద్వారా, ఐపీఎల్ సీజన్‌లో అత్యధిక సిక్సర్లు ఇచ్చిన బౌలర్‌గా రషీద్ ఖాన్ చెత్త రికార్డును మూట గట్టుకున్నాడు. ఈ ఏడాది ఐపీఎల్‌లో 15 మ్యాచ్‌లు ఆడిన రషీద్ ఖాన్ మొత్తం 330 బంతులు బౌలింగ్ చేశాడు. 514 పరుగులు సమర్పించుకున్నాడు. అంటే అతను ఓవర్‌కు సగటున 9.34 పరుగులు ఇచ్చి 9 వికెట్లు మాత్రమే తీసుకున్నాడు. ఈ పేలవమైన ఫామ్ కారణంగా, రషీద్ ఖాన్ కొంతకాలం క్రికెట్ నుంచి విరామం తీసుకోవాలని నిర్ణయించుకున్నాడు. ఈ క్రమంలోనే ఈ సంవత్సరం మేజర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ నుంచి తప్పుకున్నాడీ మిస్టరీ లెగ్ స్పిన్నర్. రషీద్ ఖాన్ మీజా లీగ్‌లో ముంబై ఇండియన్స్ ఫ్రాంచైజ్ వీ× న్యూయార్క్ తరపున ఆడాల్సి ఉంది. కానీ ఇప్పుడు, విశ్రాంతి కారణంగా, అతను టోర్నమెంట్ నుంచి వైదొలగాలని నిర్ణయించుకున్నాడు. మేజర్ లీగ్ క్రికెట్ 2024లో వీ× న్యూయార్క్ తరపున రషీద్ ఖాన్ అత్యుత్తమ బౌలర్‌గా నిలిచాడు. గత సంవత్సరం 6.15 ఎకానమీ రేటుతో 10 వికెట్లు పడగొట్టాడు. అయితే, ఈసారి విరామం కారణంగా తాను టోర్నమెంట్‌లో ఆడబోనని రషీద్ ఖాన్ వీ× న్యూయార్క్ ఫ్రాంచైజీకి తెలియజేశాడు. ప్రస్తుతం మేజర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌కు దూరంగా ఉన్న రషీద్ ఖాన్ ఎంతకాలంగా విరామం తీసుకుంటున్నాడో తెలియదు. అయితే, తన సుదీర్ఘ కెరీర్‌ను దృష్టిలో ఉంచుకుని ఈ విరామం తీసుకున్నట్లు తెలిసింది. దీని ద్వారా, అతను తన మానసిక, శారీరక ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించుకున్నాడని తెలుస్తోంది. రషీద్ ఖాన్ తో పాటు ఆఫ్ఘనిస్తాన్ కు చెందిన మరో క్రికెటర్ రహ్మతుల్లా ఒమర్ జాయ్ కూడా ఈ మేజర్ క్రికెట్ లీగ్ కు దూరంగా ఉండనున్నాడు.


# ఇదే మంచి అవకాశం

మన గళం ఇంగ్లండ్‌తో జరిగే ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో సత్తా చాటి టీమ్‌లో స్థానాన్ని సుస్థిరం చేసుకోవాలని టీమిండియా ప్రధాన కోచ్ గౌతం గంభీర్ యువ ఆటగాళ్లకు హితవు పలికాడు. సీనియర్లు విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ, రవిచంద్రన్ అశ్విన్ వంటి స్టార్ క్రికెటర్లు టెస్టులకు గుడ్‌బై చెప్పడంతో వారి స్థానాలను భర్తీ చేయాల్సిన పరిస్థితి జట్టుకు నెలకొందన్నాడు. ప్రస్తుతం ఇంగ్లండ్ పర్యటన యువ ఆటగాళ్ల సత్తాకు పరీక్షగా మారిందన్నాడు. అందివచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని గంభీర్ సూచించాడు. సీనియర్లు లేని లోటు జట్టుపై పడకుండా చూడాల్సిన బాధ్యత వీరిపై ఉందన్నాడు. ఏదైనా ప్రత్యేకంగా చేసి తమను తాము నిరూపించుకునేందుకు యువ క్రికెటర్లకు ఇదే మంచి తరుణమన్నాడు.ప్రస్తుతం టీమిండియా ఉన్న స్థితిని రెండు కోణాల్లో చూడొచ్చన్నాడు. మొదటిది.. ముగ్గురు సీనియర్ ఆటగాళ్లు లేకుండా బరిలోకి దిగుతున్నాం. రోహిత్, విరాట్, అశ్విన్‌లు లేకుండా ఆడుతున్న తొలి సిరీస్ ఇదేనని పేర్కొన్నాడు. వీరు లేని లోటు జట్టుపై తప్పక ఉంటుందన్నాడు. రెండో కోణం..దేశం కోసం ఏదైనా చేయడానికి యువ ఆటగాళ్ల చేతుల్లో అద్భుతమైన అవకాశం ఉంది. ప్రస్తుతం జట్టులో ఉన్న బృందంలో ఆకాంక్ష..అభిరుచి, ప్రత్యేకంగా ఏదైనా చేయాలనే నిబద్ధత ఉందని తాను భావిస్తున్నట్టు వివరించాడు. జట్టు ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకుని ఆటగాళ్లు త్యాగాలకు సిద్ధంగా ఉండాలన్నాడు. సర్వం ఒడ్డి పోరాడితే..ప్రతి సెషన్, ప్రతి గంట, ప్రతి బంతినీ చిరస్మరణీయంగా మలుచుకునే అవకాశం ఉంటుందన్నాడు. దాన్ని ఈ రోజు నుంచే ప్రారంభించండని సూచించాడు. దేశం కోసం ఆడటం కంటే పెద్ద గౌరవం మరొకటి ఉందన్నాడు. ఇంగ్లండ్‌తో సిరీస్



నేపథ్యంలో జట్టు ఆటగాళ్లకు గంభీర్ పలు కీలక సలహాలు, సూచనలు ఇచ్చాడు. వారిలో కొత్త ఉత్సాహాన్ని నింపుతూ రానున్న సిరీస్‌లో మెరుగైన ప్రదర్శన చేసేలా ఆత్మవిశ్వాసాన్ని నింపేందుకు ప్రయత్నించాడు. టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్, వైస్ కెప్టెన్ రిషబ్ పంత్‌లతో కలిసి జట్టు సభ్యులతో గంభీర్ భేటి అయ్యాడు.

## ఫ్యామిలీ ఎమర్జెన్సీ.. ఇండియాకు తిరిగొచ్చిన గౌతం గంభీర్



మన గళం న్యూఢిల్లీ: టీమిండియా క్రికెట్ కోచ్ గౌతం గంభీర్.. ఇంగ్లండ్ నుంచి స్వదేశానికి తిరిగి వచ్చాడు. ఫ్యామిలీ ఎమర్జెన్సీ వల్ల అతను వచ్చినట్లు తెలుస్తోంది. జూన్ 20వ తేదీ నుంచి ఇంగ్లండ్‌తో అయిదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ ప్రారంభం కావాల్సి ఉన్నది. గౌతం గంభీర్ తల్లికి గుండెపోటు వచ్చినట్లు ప్రాథమిక సమాచారం ద్వారా తెలిసింది. ఆమె ప్రస్తుతం ఐసీయూలో ఉన్నారు. అయితే వచ్చే వారం మళ్లీ గంభీర్ .. ఇంగ్లండ్‌కు వెళ్లే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.

## విమాన ప్రమాద మృతులకు సంతాపం.. లార్డ్స్‌లో నల్లరిబ్బన్లు ధరించిన క్రికెటర్లు

మన గళం అహ్మదాబాద్ విమాన ప్రమాదం పలు కుటుంబాల్లో విషాదాన్ని నింపింది. లండన్‌కు బయల్దేరిన విమానం టేకాఫ్ అయిన నిమిషాల్లోనే చెట్టును ఢీకొని.. సమీపంలోని వైద్య కళాశాల హాస్టల్ భవనంపై కూలింది. యావత్ ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురి చేసిన ఈ ఘటనపై పలు దేశాల నాయకులు సంతాపం తెలియజేశారు. లార్డ్స్ మైదానంలో ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ ఆడుతున్న ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా ఆటగాళ్లు సైతం సంతాపం తెలిపి.. నల్ల రిబ్బన్లు ధరించారు. గురువారం మధ్యాహ్నం అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిరిండియా బోయింగ్ 787-8 డ్రీమ్ లైనర్ విమాన ప్రమాదం 241 మందిని పొట్టనబెట్టుకుంది. ఈ నేపథ్యంలో డబ్ల్యూటీసీ ఫైనల్ మూడో రోజు ఆసీస్, సఫారీ ఆటగాళ్లు మృతులకు సంతాపం తెలిపారు. తొలి సెషన్ ప్రారంభానికి ముందు ఇరుజట్ల ఆటగాళ్లు, స్టేడియంలోని ప్రేక్షకులు అందరూ నిల్చొని నిమిషం సేపు మౌనం పాటించారు. ఆ తర్వాత భుజానికి నల్ల రిబ్బన్లుకట్టుకొని మైదానంలోకి దిగారు దక్షిణాఫ్రికా ప్లేయర్లు.




Editor, Printed, Published and Owned by S. T. KHALEEL BASHA. H.NO. 46-156-E2, BUDHAVAR PETA, KURNOOL DIST. A.P. - 518004.
PRINTED AT G.K PUBLICATIONS, BANDIMETTA STREET, KURNOOL DIST. AP- 518004, RNI : APTEL/ 2017/74310